నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
మంగళవారం | 04 మార్చి 2025 | www.navatelangana.com

ఎల్‌ఆర్‌ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-అమీన్‌పూర్



ఎల్‌ఆర్‌ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం కల్పిస్తున్న 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని అమీన్‌పూర్ మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి తెలిపారు. ఈ అవకాశం మార్చి 31 వరకు ఉంటుందన్నారు. దరఖా స్తుదారులు నేరుగా మొబైల్ ద్వారా ఫీజు డీటెయిల్స్ వస్తాయన్నారు. గ్రావ ఎపంచాయతీ కార్యాలయం నుంచి భవన నిర్మాణ అనుమతులు పొంది నిర్మాణాలు చేపట్టినవాళ్లు, లేఔట్ యాజమానులు సైతం ఈ అవకాశం వినియోగించు కోవాలని కోరారు. సందేహాల నివృత్తికి అమీన్ పూర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.

జాతీయస్థాయి కరాటే పోటీల్లో గురుకుల విద్యార్థినిల ప్రతిభ

నవతెలంగాణ-జోగిపేట

మార్షల్ ఆర్ట్స్ వంటి ఆత్మరక్షణ విద్యలో విద్యార్థులు రాణించడం హర్షించదగ్గ విషయమని, నేటి సమాజ పరిస్థితుల దష్ట్యా ప్రతి అమ్మాయి మార్షల్ ఆర్ట్స్ విద్యను నేర్చుకోవడం ఎంతో అవసరం అని అందోలు టీఎస్ డబ్ల్యూఐఆర్ఈఎస్ ప్రిన్సిపాల్ లింగారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన ఆందోల్ గ్రామ శివారులో గల టీఎస్ డబ్ల్యూ ఐఆర్ఈఎస్ పాఠశాలకు చెందిన 27 మంది విద్యార్థిణులు ఇటీవల సంగారెడ్డి జిల్లా కేంద్రంలో వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఎస్ బి ఆర్ కప్-2 నేషనల్ లెవెల్ కుంగ్ ఫూ కరాటే ఛాంపియన్ షిప్' పోటీల్లో పాల్గొన్నారు. అందులో అత్యుత్తమ ప్రతిభను కనబర్చి 5మంది విద్యార్థిణులు బంగారు, 11 మంది వెండి, 11 మంది కాంస్య మెడల్‌లు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సోమవారం పథకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు వారిని అభినందించారు. కార్యక్రమంలో పీడీ రజిత, కుంగ్-ఫు గ్రాండ్ మాస్టర్ పోచయ్య, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం



- ఈ నెల 5 నుంచి 25 వరకు వార్షిక పరీక్షలు
- ఒక్కో పరీక్షా కేంద్రంలో 4 సీసీ కెమెరాలు
- నిఘా నీడన ఇంటర్ పరీక్షల నిర్వహణ
- ఉమ్మడి మెదక్ జిల్లాలో 68435 మంది విద్యార్థులు
- ఫస్ట్ ఇయర్‌లో 33435, సెకండియర్‌లో 34679 మంది
- 127 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- 5 నిమిషాలు ఆలస్యమైనా అనుమతి:గోవిందరావు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఇంటర్‌మీడియట్ ప్రథమి, ద్వితీయ వార్షిక పరీక్షలకు సర్వం సిద్ధం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షల నిర్వహణ కోసం మూడు జిల్లాలో ఇంటర్ బోర్డ్ ప్రాంతీయ అధికారులు ఏర్పాటు చేశారు. వార్షిక పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు ఇంటర్ బోర్డ్ అధికారులు వెల్లడించారు. మూడు జిల్లాల్లోనూ ఇంటర్ పరీక్షల్ని నిఘా నీడన జరిగేలా ప్రతి పరీక్షా కేంద్రంలోనూ సీసీ కెమెరాల పర్యవేక్షణ పెట్టారు. మాల్ ప్రాక్టీస్, పేపర్ లీకేజీ ఇతర తప్పిదాలకు తావులేకుండా నిరంతర పర్యవేక్షణ కోసం ఫ్లయింగ్ స్క్వాడ్స్, సూపర్‌వైజర్లను నియమించారు. ఇంటర్ బోర్డ్ అధికారులతో పాటు కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీఓలు, పోలీస్ యంత్రాంగం పరీక్షలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో 127 పరీక్షా కేంద్రాలు

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులంతరూ వార్షిక పరీక్షలకు హాజరుకానున్నారు. మార్చి 5 నుంచి 25వ తేదీ వరకు జరిగే పరీక్షల నిర్వహణ కోసం అవసరమైన పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 127 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. సంగారెడ్డి జిల్లాలో 54 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ జిల్లాలో మొత్తం 34449 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో ప్రథమ సంవత్సరం 17049 మంది, ద్వితీయ సంవత్సరం 17391 మంది విద్యార్థులు పరీక్షలు రాయనన్నారు. సిద్ధిపేట జిల్లాలో 43 పరీక్షా కేంద్రాలను పెట్టారు. ఈ జిల్లాలో మొత్తం 20585 మంది విద్యార్థులకు గాను ప్రథమ సంవత్సరం 9770 మంది, ద్వితీయ సంవత్సరం 10815 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. మెదక్ జిల్లాలో 30 పరీక్షా కేంద్రాలు పెట్టారు. ఈ జిల్లాలో మొత్తం 13401 మంది విద్యార్థులకు గాను ప్రథమ సంవత్సరం 6928 మంది, ద్వితీయ సంవత్సరం 6473 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.

జిల్లా	విద్యార్థులు	ప్రథమ	ద్వితీయ	పరీక్షా కేంద్రాలు
మెదక్	13401	6928	6473	30
సంగారెడ్డి	34449	17049	17391	54
సిద్ధిపేట	20585	9770	10815	43
మొత్తం	68435	33747	34679	127

పరీక్షల షెడ్యూల్ ఇలా...

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలు ఈ నెల 5 నుంచి 25వ తేదీ వరకు జరగనున్నాయి. విద్యార్థులు చదువుతున్న కోర్స్‌ను బట్టి పరీక్షా పేపర్లు రాయాల్సి ఉంటుంది. మార్చి 5న ప్రథమ సంవత్సరం విద్యార్థులు సెకండ్ లాంగ్వేజ్, మార్చి 6న సెకండియర్ విద్యార్థులు కూడా సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష రాస్తారు. 7న ఫస్ట్ ఇయర్ ఇంగ్లీష్, 10 సెకండియర్ ఇంగ్లీష్, 11న ఫస్ట్ ఇయర్ మాథమెటిక్స్, బొటనీ, పొలిటికల్ సైన్స్, 12న సెకండియర్ మాథమేటిక్స్ ఎ, బొటనీ, పొలిటికల్ సైన్స్, 13న ఫస్ట్ ఇయర్ మాథమెటిక్స్, జూవాలజీ, హిస్టరీ, 15న సెకండియర్ మాథమెటిక్స్ బి, జూవాలజీ, హిస్టరీ పరీక్ష ఉంటుంది. 17న ఫస్ట్ ఇయర్ ఫిజిక్స్, ఎకానమిక్స్, 18న సెకండియర్ ఫిజిక్స్, ఎకానమిక్స్, 19న ఫస్ట్ ఇయర్ కెమిస్ట్రీ, కామర్స్, 20న సెకండియర్ కెమిస్ట్రీ, కామర్స్, 21న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, మాథ్స్ బ్రిడ్జ్ కోర్స్(బైపీసీ), 22న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, మాథ్స్ బ్రిడ్జ్ కోర్స్(బైపీసీ), 24న ఫస్ట్ ఇయర్ మోడ్రన్ లాంగ్వేజ్, జాగ్రఫీ, 25న సెకండియర్ మోడ్రన్ లాంగ్వేజ్, జాగ్రఫీ పరీక్షలుంటాయి.

తేదీ	ఫస్ట్ ఇయర్	తేదీ	సెకండియర్
మార్చి 5న	సెకండ్ లాంగ్వేజ్ పేపర్-1	మార్చి 6న	సెకండ్ లాంగ్వేజ్ పేపర్-2
మార్చి 7న	ఇంగ్లీష్ పేపర్-1	మార్చి 10న	ఇంగ్లీష్ పేపర్-2
మార్చి 11న	మాథమెటిక్స్ పేపర్-1ఎ బొటనీ పేపర్-1, పొలిటికల్ సైన్స్ పేపర్-1	మార్చి 12న	మాథమెటిక్స్ పేపర్-2ఎ బొటనీ పేపర్-2, పొలిటికల్ సైన్స్ పేపర్-2
మార్చి 13న	మాథమెటిక్స్ పేపర్-1బి జూవాలజీ పేపర్-1, హిస్టరీ పేపర్-1	మార్చి 15న	మాథమెటిక్స్ పేపర్-2బి, జూవాలజీ పేపర్-2, హిస్టరీ పేపర్-2
మార్చి 17న	ఫిజిక్స్ పేపర్-1 ఎకానమిక్స్ పేపర్-1	మార్చి 18న	ఫిజిక్స్ పేపర్-2, ఎకానమిక్స్ పేపర్-2
మార్చి 19న	కెమిస్ట్రీ పేపర్-1 కామర్స్ పేపర్-1	మార్చి 20న	కెమిస్ట్రీ పేపర్-2, కామర్స్ పేపర్-2
మార్చి 21న	పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, బ్రిడ్జ్ కోర్స్ మాథ్స్ పేపర్-1	మార్చి 22న	పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, బ్రిడ్జ్ కోర్స్ మాథ్స్ పేపర్-2
మార్చి 24న	మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-1 జాగ్రఫీ పేపర్-1	మార్చి 25న	మోడ్రన్ లాంగ్వేజ్, జాగ్రఫీ పేపర్-2

నిఘా నీడలో ఇంటర్ పరీక్షలు

ఇంటర్ పరీక్షలు పారదర్శకగా జరిగేందుకు అవసరమైన ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ మూడునాలుగు సీసీ కెమెరాల్ని ఏర్పాటు చేశారు. అదే విధంగా నిరంతర పర్యవేక్షణ కోసం వివిద కమిటీలను నియమించారు. హైపవర్ కమిటీ అధ్యక్షులుగా కలెక్టర్, కన్వీనర్‌గా ఇంటర్ నోడల్ అధికారి, డీఈసీ కమిటీ సభ్యులుగా సీనియర్ అధ్యాపకులు, ఆయా కళాశాలల అధ్యాపకులు ఫ్లయింగ్ స్క్వాడ్స్‌గా పర్యవేక్షిస్తారు. ఇంటర్ మీడియట్ పరీక్షలు జరుగుతున్న సమయాల్లో పరీక్షా కేంద్రాల్లోని సమీప ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లు, ఇంటర్‌నెట్‌సెంటర్లను మూసి వేయాలని ఆదేశించారు. అదే విధంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షా పేపర్లను పోలీస్ బందోబస్తుతో పరీక్షా కేంద్రాలకు తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

పారదర్శకంగా పరీక్షా నిర్వహణ: గోవిందరావు, ఇంటర్ బోర్డ్ అధికారి



ఇంటర్ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు ఇంటర్ బోర్డ్ అధికారి గోవిందరావు తెలిపారు. సోమవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పరీక్షా వివరాల్ని వెల్లడించారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందన్నారు. పరీక్షలకు విద్యార్థులు 8.45 నిమిషాలకే హాల్‌లోకి రావాలనే నిబంధన ఉన్నప్పటికీ అంత ఖచ్చితంగా అమలు చేయట్లేదన్నారు. పరీక్షా సమాయానికి 5 నిమిషాలు గ్రేస్ పీరియడ్ ఇచ్చినందున 5 నిమిషాలు ఆలస్యమైనా విద్యార్థుల భవిష్యత్ దృష్టా పరీక్షకు అనుమతించబడుతుందన్నారు.

కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలి

- గతంలో ఇచ్చిన డ్రాఫ్ట్ జీవోలను సవరించండి
- వేతన సలహా మండలిలో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలి
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ కనీస వేతనాలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను రూ.26 వేలుగా నిర్ణయించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ రవిందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ రాష్ట్రంలో కోటీ 20 లక్షల మంది, సంగారెడ్డి జిల్లాలో 5 లక్షల మంది కార్మికులు కనీస వేతనాలకు నోచుకోకుండా తీవ్రంగా శ్రమ దోపిడికి గురవుతున్న పరిస్థితి ఉందన్నారు. తెలంగాణ ఏర్పడి 11 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ కార్మికులకు వేతనాలు పెంచలేదన్నారు. గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత ప్రభుత్వం కూడా సమావేశాలు, ప్రతిపాదనలకే పరిమితం అవతున్న పరిస్థితి ఉందన్నారు. మార్కెట్‌లో నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, కార్మికుల అసరాలు సైతం పెరిగాయన్నారు. వీటిని ప్రభుత్వాలు పరిగణంలోకి తీసుకుని 15వ ఐఎల్‌సీ తీర్మానం, అక్రయిడ్ ఫార్ములా, 1992 సుప్రీం కోర్టు తీర్పు ఆధారంగా లెక్కించి వేతనాలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం 2021 జూన్ మాసంలో ఐదు రంగాల షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ వేతనాలను సవరిస్తూ ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. వాటి పట్ల యాజమాన్య సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో యాజమాన్యాల వత్తిడికి తలొగ్గి గత ప్రభుత్వం గెజిట్ చేయకుండా కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. 2023 డి సెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కనీస వేతనాల సవరణ విషయంలో తొందరపాటు ప్రదర్శించిందన్నారు. నెల రోజులు గడవకముందే 2024 జనవరి 29న అన్ని షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌కు డ్రాఫ్ట్ జీవోలు నెంబర్ 51 నుండి 123 వరకు జీవోలు జారీ చేసిందన్నారు. వీటిలో వేతనాలు పెంచలేదన్నారు. దాని వల్ల కార్మికులకు వేతనాలు ఒక్క రూపాయి కూడా పెరగలేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలు పెంచాలన్నారు. కనీస వేతనాలు రూ.26 వేలుగా నిర్ణయించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా మరో సమరశీల పోరాటం తప్పదని హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సాయిలు, కోశాధికారి కె.రాజయ్య, ఉపాధ్యక్షులు ప్రవీణ్‌కుమార్, నాయకులు శ్రీనివాస్, మల్లేష్, నాగరాజు ఉన్నారు.

సామాజిక కార్యక్రమాల్లో 'శాండ్విక్ ఎంప్లాయీస్' ఆదర్శం

- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు, శాండ్విక్ యూనియన్ అధ్యక్షులు చుక్కారాములు
- శాండ్విక్ 40వ వార్షికోత్సవ పురస్కరించుకొని రక్తదాన శిబిరం

నవతెలంగాణ-పటాన్‌చెరు



సామాజిక కార్యక్రమాల్లో శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆదర్శంగా నిలుస్తున్నదని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు, శాండ్విక్ యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో గల శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ 40వ వార్షికోత్సవ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం సదరు పరిశ్రమ ఆవరణలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాండ్విక్ ప్లాంట్ హెడ్ అభిజిత్ హడప్, చుక్క రాములు హాజరై బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ.. ఒక పరిశ్రమలో 40 ఏండ్ల పాటు ఒకే నాయకత్వంలో సీఐటీయూ అనుబంధంగా యూనియన్ కొనసాగడం, అనేక ఒడిదుడుకులు ఎదురైనా కార్మికులను ఐక్యంగా నిలబెడుతూ రావడం ఎంతో గర్వకారణమన్నారు. 1985, 9 ఏప్రిల్ లో సీఐటీయూ అనుబంధంగా ఏర్పడిన శాండ్విక్ ఎంప్లాయిస్ యూని యన్ 40వ వార్షికోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఏడాది పొడవునా వివిధ రకాల కార్యక్రమాలు రూపొందించుకుని నిర్వహిస్తున్నా మన్నారు. అందులో భాగంగా నిర్వహిస్తున్న బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఎంతో ముఖ్యమైనదన్నారు. నేటి పరిస్థితుల్లో రక్తదానం చేయడం ప్రతీఒక్కరి బాధ్యత అని అన్నారు. కేవలం జీతభత్యాల వరకే కాకుండా అనేక సామాజిక, సంఘీభావ కార్యక్రమాలు నిర్వహించడంలో జిల్లాలో శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ అగ్రభాగాన నిలిచిందని చెప్పారు. ముఖ్యంగా కరువు వచ్చిన సందర్భంలో నారాయణఖేడ్ ప్రాంతంలో పశుగ్రాస పంపిణీ, గజ్వేల్ ప్రాంతంలో రైతు ఆత్మహత్యల సందర్భంలో వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం, ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు తమవంతు సహాయం చేయడమే కాక విరాళాలు సేకరించి నేరుగా సహాయము అందించడం, వివిధ సందర్భాలలో అంబలి కేంద్రాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించడంలో శాండ్విక్ యూనియన్ ఆదర్శవంతమైన కృషి చేసిందన్నారు. ఏప్రిల్ 13 వ తేదీన శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ 40 వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందామని కార్మిక సోదర, సోదరీమణులు అందరూ భాగస్వామ్యులై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాండ్విక్ యాజమాన్య ప్రతినిధులు అలాగే శాండ్విక్ యూనియన్ నాయకులు పి.పాండురంగారెడ్డి, ఎమ్. మనోహర్, ఎ.వీరారావు, హెచ్.వెంకట్రావు, సదాశివ రెడ్డి, కమిటీ సభ్యులు మరియు కార్మికులు హాజరయ్యారు.



ఆస్తికోసం తల్లిని హత్య చేసిన కొడుకు

తెల్లాపూర్ మున్సిపాల్టీ పరిధిలోని కొల్లూరులో ఘటన

నవతెలంగాణ-రామచంద్రాపురం







మానవసంబంధాలు మంటగలిసిపోతున్నాయి. పైసా మీద మక్కువతో తల్లిదండ్రులనే హతమారుస్తున్నారు. ఇలాంటి ఘటనే సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ మున్సిపాల్టీ పరిధిలోని కొల్లూరులో జరిగింది. ఆస్తి కోసం తల్లినే కత్తితో హతమా ర్చాడు ఓ కుమారుడు. కొల్లూరు ఇన్‌స్పెక్టర్ రవీందర్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..

కొల్లూరు గ్రామంలోని డివెన్ విల్లాస్‌లో రాధికరెడ్డి కుటుంబం నివాసం ఉంటుంది. గత నవంబర్‌లో పెద్దకొడుకు సందీప్ రెడ్డికి పెండ్లి చేశారు. అప్పటి నుంచి చిన్న కొడుకు కార్తీక్‌రెడ్డి.. ఆస్తి పంపకాలు చేయాలని గొడవ చేయసాగాడు. దానికితోడు అతడు తాగుడుకు బానిస కావడంతో బెంగళూరులోని డీఆర్డిషన్ సెంటర్లో చేర్పించారు. అక్కడ కొన్ని రోజులు ట్రీట్మెంట్ తీసుకున్న తర్వాత తిరిగి ఇంటికి వచ్చాడు. ఈ నేపథ్యంలో సోమవారం తెల్లవారుజామున ఆస్తి పంపకాలు చేయాలని కార్తీక్ రెడ్డి తల్లిదండ్రులతో మరోమారు గొడవపడ్డాడు. ఈ క్రమంలో గొడవ పెద్దది కావడంతో కోపోద్రిక్తుడై తల్లిపై కత్తితో కిరాతకంగా దాడి చేశాడు. కాగా రక్తపు మడుగులో ఉన్న రాధికను కుటుంబ సభ్యులు ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా.. చికిత్స పొందుతూ మతి చెందింది. రాధిక రెడ్డి భర్త ఫిర్యాదు మేరకు కొల్లూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మతదేహాన్ని పటాన్‌చెరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నిందితుడు కార్తీక్ రెడ్డి పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందాలి

అందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి

కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ-సంగారెడ్డి



చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగు నీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.యాసంగి సాగు నీటి సరఫరా, నీటి పారుదల శాఖ పని తీరుపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంగారెడ్డి నుంచి అదనపు కలెక్టర్ మాధురి (రెవెన్యూ), ట్రెయినీ కలెక్టర్ మనోజ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ.. యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని, అధికారులు అప్రమ త్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పంట పొలాలకు చేరేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్‌ల తనిఖీ తర్వాత పరిస్థితులలో మార్పులు వచ్చాయని, పిల్లలకు అందించే ఆహార నాణ్యత పెరిగిందని, కామన్ మెన్యూ డైట్ పక్కాగా అమలు అవుతుందన్నారు. సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ నిషేధం సంబం ధించి ప్రజలను భాగస్వామ్యం చేస్తూ చర్యలు తీసుకోవాలని సిఎస్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సమావేశం నిర్వహించారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలను రెగ్యులర్‌గా చెక్ చేయాలని, జిల్లాలోని ప్రతి మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సంక్షేమ హాస్టల్స్ లను తనిఖీ చేసేందుకు టాస్క్ ఫోర్స్ తనిఖీలు నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో ఎలక్ట్రిసిటీ, వ్యవసాయ,ఇరిగేషన్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేశాం



నవతెలంగాణ-అమీన్‌పూర్

గడిచిన ఐదేండ్లు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేశామని.. పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆశీస్సులతో ముందుకు నడిచామని సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అమీనప్పూర్ మాజీ 15వ వార్డు కౌన్సిలర్ కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. వందనపురి కాలనీలో 15వవార్డు తాజా మాజీ కౌన్సిలర్ కాటా సుధా శ్రీనివాస్ గౌడ్‌కు మరియు 13వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డిలకు వందనపురికి కాలనీవాసులు ఆదివారం ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారికి పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. గడిచిన ఐదేండ్లుగా ప్రజల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ కాలనీలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేయడం జరిగిందన్నారు. కాలనీలో ఉన్న రోడ్లు, మంచినీటి సరఫరా, డ్రైనేజీ, విద్యుత్, పారిశుధ్యంతో పాటు మౌలిక వసతుల కల్పనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి అందుబాటులో ఉంటూ పనిచేశామన్నారు. కాగా నేడు కాలనీ వాసులు తమను ఇంత ఘనంగా సత్కరించడం ఎంతో సంతోషక రమన్నారు. ఇదేవిధంగా ప్రజల కోసం నిరంతరం కష్టపడుతూ ముందుకెళ్తామన్నారు. అనంతరం కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీవాసులు మహిళలు భారీ గజమాలతో తాజా మాజీ కౌన్సిలర్స్ లను సత్కరించుకున్నారు. అమీ న్పూర్ మున్సిపాల్టీ పరిధిలోని 13, 15 వార్డులే కాకుండా అన్ని వార్డుల్లోని ప్రజల సమస్యలను ప్రశ్నించ డంలో ముందుండి పనిచేయడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న నేరుగా మమ్మల్ని సంప్రదించాలని సుధా శ్రీనివాస్ గౌడ్ ప్రజలకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి, అమీన్పూర్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, వందన పురి కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు మహిళలు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

నరేందర్‌కు పలువురి పరామర్శ

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని మంగంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత సార్ నరేందర్‌ను ఆ పార్టీ రాష్ట్ర నేత చిమ్ముల గోవర్ధన్ రెడ్డి బృందం సోమవారం పరామర్శించింది. నరేందర్ ప్రమాదవశాత్తు భవనంపై నుంచి పడి గాయపడ్డారు. సమాచారం అందుకున్న సిజిఆర్ బృందం సోమవారం ఆయనను ప్రత్యేకంగా పరామర్శించి భరోసానిచ్చారు. పార్టీతో పాటు తాను అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జనార్దన్ శెట్టి శివరాజ్, మల్లేశం నాయకులు భోజిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అది రామకృష్ణ, నాగరాజు, జిన్నారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజేష్, తదితరులు పాల్గొన్నారు

ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆసుపత్రులపై చర్యలేవి?

- ప్రయివేటు ఆసుపత్రుల్లో విచ్చలవిడిగా ఫీజుల వసూలు
- వెంటనే చర్యలు చేపట్టాలి..
- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి జయరాజు
- డీఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో ఏఓకి వినతి

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రజలు వైద్యం కోసం ప్రయివేటు ఆస్పత్రిని ఆశ్రయిస్తూ ప్రాణాలు కోల్పోతున్నా.. జిల్లా వైద్యాధికారులు పట్టించుకోవడంలేదని, ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రయివేట్ హాస్పిటల్స్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య అధికారి కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేసి ఏవోకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో వారం రోజుల వ్యవధిలో ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకుంటూ ఇద్దరు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. విచ్చలవిడిగా పెరుగుతున్న ప్రైవేటు హాస్పిటల్స్‌లో కనీస సౌకర్యాలు లేకుండా, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా రోగులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. రోగులపట్ల అమానవీయంగా ప్రవర్తిస్తూ ధనార్జన ధ్యేయంగా ప్రైవేటు హాస్పిటల్స్ పనిచేసున్నాయన్నారు. అనారోగ్యంతో హాస్పిటల్స్ వస్తున్న రోగులు మృతిచెంది తిరిగి వెళుతుండడం కలచి వేస్తుందన్నారు. అనేక హాస్పిటల్స్‌లలో అర్హత లేని డాక్టర్స్, సిబ్బందితో పని చేయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నా యన్నారు. తక్షణమే అధికారులు స్పందించి ఇష్టారీతిగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ హాస్పిటల్స్‌పై కఠిన చర్యలు తీసు కొని ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి,కృష్ణ, నాయకులు రమేష్ మల్లేశం, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ఆటో

నవతెలంగాణ-చౌటకూర్



ఆగిఉన్న లారీని ఆటో ఢీకొట్టడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన అకోలా-నాందేడ్ నేషనల్ హైవే 161 పై చౌటకూర్ మండలం శివంపేట గ్రామ శివారులోని బీరు పరిశ్రమ ప్రాంతంలో సోమవారం సాయంత్రం జరిగింది. పోలీస్లుఉ, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హరికష్ణ (19) అనే యువకుడు మదినగూడలో తన అక్క, బావ వద్ద ఉండేవాడు. అయితే హరికృష్ణ తన అక్కా, బావల దగ్గరి నుంచి ఇంట్లోని వంట సామగ్రి తీసుకుని పెద్దశంకరంపేట వైపు ఆటోలో వెళున్నాడు. ఈ క్రమంలో శివంపేట గ్రామ శివారులోని బీరు పరిశ్రమ సమీపంలో ఆగి ఉన్న లారీని వెనకాల నుంచి ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో హరికృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటోడ్రైవర్, హరికృష్ణ బావ తుకారానికి స్వల్ప గాయాలు కాగా.. వారిని అంబులెన్స్ లో సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్టు పుల్కల్ ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్, ఏఎస్ఐ వెంకటేశం తెలిపారు. పోస్టుమార్టం తరువాత హరికష్ణ మతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని పోలీసులు చెప్పారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
2
మంగళవారం | 04 మార్చి 2025 | www.navatelangana.com

పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో కేఎస్‌జీ పూజలు



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ అధ్యక్షులు దమ్మ గౌని రాజశ్రీ రవీందర్ గౌడ్ నేతృత్వంలో సోమ వారం నిర్వహించిన పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాప న మహెూత్సవ కార్యక్రమానికి పటాన్చెరు నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు అయన్ను పలువురు నేతలు ఘనంగా ఆహ్వా నించి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. వారికి కృప కటాక్షాల తో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాం క్షించారు. విగ్ర హ ప్రతిష్టా పన ప్రత్యేక పూజలు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం ఎంపీపీ మాజీ అధ్యక్షులు దమ్మగౌని రాజశ్రీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి వడ్డే కృష్ణ, ఉపాధ్యక్షులు మాదారం కలాలి రాజు గౌడ్, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ద్వారానే కార్మికుల సమస్యలు పరిష్కారం.



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

సీఐటీయూ ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. కాజిపల్లిలో సోమవారం జరిగిన టీఐడీసీ కార్మికుల సమావేశానికి ముఖ్యఅతిథిగా యూనియన్ అధ్యక్షులు, సీఐటీ యూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు హాజరై మాటాడారు. కార్మికుల సమస్యలు సీఐటీ యూ ద్వారానే సాధ్యమవుతున్నాయన్నారు. టిఐడీసీ పరిశ్రమంలో కార్మికుల కోసం అనేక హక్కులు, సౌకరా ్యలు సాధించడం జరిగిందన్నారు. చారిత్రా త్మకమైన వేతనం ఒప్పందం చేసినట్టుగా తెలిపారు, కార్మికు లందరూ ఐక్యంగా ఉండాలన్నారు. కార్మికుల ఉంటే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం, కోశాధికారి కే.రాజయ్య, యూనియన్ నాయకులు భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, శ్రీరాములు, సుధాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణికి 37 ఫిర్యాదులు

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జెడ్పీసీఈఓ జానకిరాం రెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 37 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జడ్పీసీ ఈఓతో పాటు డీఎం సివిల్ సప్లై రాజేశ్వర్, డీపీఓ సాయిబాబా, కలెక్టరేట్ ఏవో పరమేష్‌లకు అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్క రించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



కేశఖండ మహెూత్సవంలో చంద్రశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మండలంలోని తుర్కపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఈశ్వరప్ప మనవడి కేశకండ మహెూత్సవ వేడుక జరాసంఘం సంగమేశ్వర దేవాలయం వద్ద సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి హాజరై.. చిన్నారుడిని ఆశీర్వదించి, ఈశ్వరప్ప కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పండరి రెడ్డి, బి రాజు, అశోక్, ఆకాష్ మనూర్ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, శివాజీ పాటిల్, రామచంద్ర రెడ్డి, రామ్ శెట్టి, అశోక్ మాజీ ఎంపిటిసి, అంజన్న తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టంగా ఏర్పాట్లు

నవతెలంగాణ-న్యాల్‌కల్

రేపటి నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల కోసం కట్టుది ట్టమైన ఏర్పాటు చేసినట్టు తహసీల్దార్ తెలిపారు. న్యాల్‌కల్, హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గల ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద విద్యుత్ సౌకర్యం, తాగునీరు, ఫర్నిచర్, సీసీ కెమెరాలు, హాల్లో వైద్య సేవలు ఉన్నాయా లేదా అని సోమవారం పరిశీలించారు. కాగా ఈనెల 5 తేదీ నుంచి 22తేదీ వరకు పరీక్షలు జరుగుతున్నాయని చీఫ్ సూపరింటెండెంట్ గోపాల్ తెలిపారు. స్థానిక పోలీసుల పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేశారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతీ సోమవారం తహసిల్దార్ కార్యా లయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని.. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ భూపాల్ తెలిపారు. కాగా సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో.. వడ్డి గ్రామంలో ఇండ్లపై వేలాడుతున్న విద్యుత్ వైర్ల సమస్య పరిష్కరించాలని ఫిర్యాదు వచ్చిందన్నారు. కాగా రెవెన్యూ అధికారులు సమా చారం ఇచ్చినా ఆర్అండ్‌బి అధికారులు హాజరు కాలేదన్నారు.



తాడ్మన్నూర్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-జోగిపేట

అందోలు మండల పరిధిలోని తాడ్మన్నూర్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులు గా వ్యవహరించి ఆకట్టుకున్నారు. ప్రధానోపాధ్యాయులుగా పి.అక్షిత, డీఈఓగా డి.దుర్గారాజ్, ఎంఈఓగా బి.శ్రీహరి, కలెక్టర్‌గా బి.చరణ్, ఉపాధ్యాయులుగా భవానీ, వైష్ణవి, భానుప్రియ, భార్గవి, రేణుక, రఘువర్ధన్, వినయ్, రఘు, దీక్షిత్, అశ్విన్, శ్రీహితలు వ్యవహరి ంచారు. చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధాయయులు జె.నవీన్‌కుమార్, ఉపాధ్యాయులు డి.గీత, మల్లేశ్వరి, వినోద, క్రిష్ణారెడ్డి, బి.అఖిలలు అభినందించారు.

ఈనెల 5న సీఎం చిత్రపటానికి పాలభిషేకం

నవతెలంగాణ-జోగిపేట

సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బీసీ కులగనన చేపట్టిన సందర్భంగా ఆయన చిత్రపటానికి ఈనెల 5న శంషాబాద్‌లోని తొండుపల్లి ఎమ్మెస్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో పాలభిషేకం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు అయ్యప్ప సురేష్, రాష్ట్ర కన్వీనర్ బి. నారాయణ ముదిరాజ్‌లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా కులగనన చేపట్టలేదని, రేవంత్ రెడ్డి సర్కార్ కులగనన చేపట్టి అందులో ముదిరాజ్ కులస్తులు బీసీ కుల గణనలో ప్రథమ స్థానంలో ఉనా ్నరని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముది రాజ్ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, ఎమ్మెల్యే శ్రీహరి, రాష్ట్ర ముదిరాజ్ నాయ కులు నీలం మధు తదితరులు హాజరవుతున్నారన్నారు. రాష్ట్రంలోని ముదిరాజ్ కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అక్రమ నీటి ట్యాంకర్లను అడ్డుకున్న అధికారులు



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో అక్రమంగా నీటిని తరలిస్తున్న ట్యాంకర్లను మండల రెవెన్యూ అధికారులు సోమవారం అడ్డుకున్నారు. అక్రమ నీటి తరలింపు కేంద్రా లను జిన్నారం తహసీల్దార్ బిక్షపతి ఆదేశా లతో మండల రెవెన్యూ అధికారులు పరిశీలి ంచారు. మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయప్రకాష్ నీటి టాంకర్లను అడ్డుకొని నీటి తరలింపుపై అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

రాజీ మార్గమే రాజ మార్గం..

- అవకాశం ఉన్న అన్ని కేసుల్లో రాజీ పడొచ్చు
- ఎస్పీ చెన్నూరి రూపేష్
- మార్చి 8న జరగనున్న జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని పిలుపు
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్‌హెచ్‌ఓలకు సూచనలు



నవతెలంగాణ-సంగారెడ్డి

రాజీ మార్గమే.. రాజ మార్గం అని.. రాజీపడడానికి అవకాశం ఉన్న అన్ని కేసుల్లో రాజీ పడవచ్చు అని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యా లయం నుంచి పోలీసు అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట ్లాడుతూ.. మార్చి 8న జరగనున్న జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా నమో దైన, రాజీ పడటానికి అవకాశం ఉన్న.. చాలా కాలంగా పెం డింగ్‌లో ఉన్న అన్ని కేసుల్లో ఇరువర్గాలు రాజీపడేలా వారికి అవగాహన కల్పించాలని ఎస్‌హెచ్‌ఓలకు సూచనలు చేశారు. సైబర్ నేరాలకు సంబంధించి బాధితులు కోల్పో యిన/ హెూల్డ్ చేయబడిన డబ్బు తిరిగి బాధితులకు చేరే విధంగా సంబంధిత బ్యాంక్ అధికారులకు కోర్టు ద్వారా ఉత్త ర్వులు అందించాలని సూచించారు. ఇ-పెట్టి కేసులు మద్యం తాగి పట్టుబకడిన కేసులలో ఫైన్ అమౌంట్ చెల్లించే విధంగా చూడాలన్నారు. కానిస్టేబుల్ నుంచి అధికారుల వరకు ప్రతీ ఒక్కరు భాధ్యతగా వివాహరించి, వీలైనన్ని ఎక్కు వ కేసులు రాజీ పడేలా చూడాలన్నారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని, అనవసర గొడవలకు పోయి జీవితా లను ఇబ్బందులపాలు చేసుకోకూడదన్నారు. రాజీ మార్గమే రాజమార్గమని, రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులల్లో ఇరు వర్గాలు రాజీ కుదుర్చకోవాలని ఎస్పీ సూచించారు. ఈ కాన్ఫరెన్స్‌లో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి, కోర్టు లైజనింగ్ అధికారి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

గౌడ్‌గామ(కే)లో ఉపాధి హామీ పనులు కల్పించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నర్సిములు
- డీఆర్డిఏ పీడీకి వినతి



నవతెలంగాణ-సంగారెడ్డి

సిర్గాపూర్ మండలంలోని గౌడ్‌గామ(కే) గ్రామంలో ఉపాధి హామీ పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సం ఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డిఆర్డిఏ పీడీ యం.జ్యోతికి సోమ వారం వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా నర్సిములు మాట్లాడుతూ.. ప్రతీ పేదవాడి వలసల్ని నివారి ంచి తాను నివసిస్తున్న సొంత గ్రామంలో పనులు కల్పిం చాలని చట్టం చెబుతున్నా.. సిర్గాపూర్ మండలం గౌడ్‌గా మా(కే)గ్రామంలో పేదలకు ఉపాధి హామీ పనులు చూపించ కపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రెక్కాడితేగాని డొక్కా డని పేదలకు ఉపయోగపడే ఉపాధి హామీ పనిని పేద లకు అందకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవే దన వ్యక్తం చేశారు. నారాయణఖేడ్ ప్రాంతంలో పరిశ్రమలు లేక అనేక చోట్లకు వలసలు వెళుతున్నా.. పనులు కావాలని ఎంపీడీవో(పిఓ), ఏపీఓకి ప్రజలు విన్నవించినా పనులు చూపించడం లేదన్నారు. కూలీలు ఉపాధి హామీ పని కావాలని కోరిన వెంటనే పనులు కల్పించని అధికారులపై చర్యలు తీసుకుని ప్రతి కూలీకి పనులను కల్పించా లన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కూలీలు నవీన్, సంతోష్, రాములు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే అంత్యోదయ రేషన్‌కార్డులు ఇవ్వాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

అనర్హుల నుంచి అంత్యోదయ రేషన్‌కార్డులు తొలగించి అర్హులకు ఇవ్వాలని కోరుతూ సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ ఏవో పరమేశంకి విన తిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు మాట్లాడు తూ.. నారాయణఖేడ్ నియోజ కవర్గంలోని సిర్గాపూర్ మండలంలో గల గౌడ్‌గామా(కే) గ్రామంలో ఐదు ఎకరాలు భూమి ఉన్న వారికి అంత్యోదయ రేషన్‌కార్డులు ఇచ్చారని.. వాటిని ప్రభుత్వం స్వాధీనప రచుకొని భూమి లేని గ్రామ పేదలకు ఇవ్వాలన్నారు. ప్రభు త్వాలు పేదలకు రేషన్ కార్డు ఇవ్వడానికి అనేక లోసుగులు పెట్టి ఇవ్వడం లేదని, మరి అనర్హుల చేతుల్లోకి అంత్యోదయ రేషన్ కార్డులు ఎలా వచ్చా యని ప్రశ్నించారు. సివిల్ సప్లై అధికారులు వెంటనే సర్వేలు నిర్వహించి అనరుల కార్డులను తొలగించి అర్హులకు ఇవ్వాల న్నారు. లేనియెడల పెద్దఎత్తున ఉద్య మాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక మంలో గ్రామ పేదలు సంతోష్, రాములు, వెంకటేశం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

'శ్రీవివేకానంద స్మార్ట్ కిడ్స్' వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని శ్రీవివేకానంద స్మార్ట్ కిడ్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహిం చారు. పాఠశాల కరస్పాండెంట్ చిమ్ముల జైపాల్ రెడ్డి, ప్రిన్సి పల్ చిమ్ముల లతారెడ్డి అధ్యక్షతన ఈ వేడుక జరగ్గా.. ముఖ్య అతిథిగా మండల తాజా మాజీ జెడ్పీటీసీ కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీ వివేకానంద స్మార్ట్ కిడ్స్ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నారు. అంతేకాకుండా క్రీడలు, కరాటేతో పాటు ప్రాంత, దేశ సమ స్యలపై ఎలా స్పందించాలో నాటకీయ రంగంలో ఎలా రాణించాలో అనే విష యాలన్నింటినీ చక్కటి వాతావరణ ంలో నేర్పిస్తున్నారన్నారు. విద్యార ్థులను ఉపాధ్యాయులు వారి సొంత పిల్లలుగా భావించి ప్రేమతో విద్యను నేర్పి స్తారన్నారు. ప్రతీ విద్యార్థి ఇష్టంతో చదివి ఉన్నత శిఖరా లను అధిరోహించాలన్నారు. పాఠశాల విద్యార్థులు నృత్యా లు, డాన్స్‌లు చేస్తూ తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకునే విధంగా ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి సీజీఆర్ విరాళం



నవతెలంగాణ-జిన్నారం

ఆలయాల అభివృద్ధికి విరివిగా విరాళాలు అంది స్తున్నట్టు బీఆర్ఎస్ రాష్ట్ర నేత, గుమ్మడిదల సీజీఆర్ ట్రస్ట్ చైర్మెన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గడ్డ పోతారం మున్సిపల్ కాజిపల్లి గ్రామంలో కాశీ విశా లాక్షి విశ్వనాథ గణపతి నూతన ఆలయ నిర్మాణానికి గాను సోమవారం రూ.1,01,116, అలాగే జిన్నారం మండల పరిధిలో సోలక్‌పల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి రూ.40,000 విరాళంగా అందించారు. ఈ సందర్భంగా సిజిఆర్ మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక భావన పెంపొందించేందుకు ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం ఉంటుందన్నారు. కాజి పల్లి సోలక్పల్లి ప్రాంతాల్లో ఆలయాల నిర్వాహకులు ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాజిపల్లి మాజీ సర్పంచ్‌లు సత్య నారా యణ, జనార్ధన్ శివరాజ్ నాయకులు భోజరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజేష్ శాంతవరమారెడ్డి ఆది రామకృష్ణ, కృష్ణ, నిఖిల్ గౌడ్ శ్రీధర్ గౌడ్, కాజిపల్లి, సోలక్‌పల్లి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పల్లవి మోడల్ స్కూల్‌లో సైన్స్ డే

నవతెలంగాణ- నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ పట్టణంలోని పల్లవి మోడల్ స్కూల్‌లో సోమవారం ఘనంగా సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పల్లవి మోడల్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. అనంతరం విద్యార్థులు సైన్స్ సంబంధించి పరికరాలను తిలకించి అభినందించారు. ఈకార్యక్రమంలో కరస్పాండె ంట్ డీఓం ప్రకాష్, ప్రిన్సిపల్ ప్రవళిక, వైస్ ప్రిన్సిపాల్ అన ్రాధ, ఉపాధ్యాయులు స్వప్న, మమత, సుధారాణి, లక్ష్మి, కీర్తన, నవిత, మెహరీన్, మోజెస్ విద్యార్థులు పాల్గొన్నారు.



అక్రమ నిర్మాణాల కూల్చివేతలు

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని గడ్డపోతారం మున్సిపల్ కాజిపల్లి పారిశ్రామిక ప్రాంతంలో గల 181 సర్వే నంబర్‌కు చెందిన ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన షెడ్లను, బేస్ మెట్లను తాసిల్దార్ బిక్షపతి ఆదేశాలతో సోమవారం కూల్చి వేశారు. మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయప్రకాష్ నేతృత ్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అక్రమ నిర్మాణాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆహారం విభజిస్తుంది.. ఏకం చేస్తుంది

న్యూఢిల్లీ జేఎన్‌యూ ప్రొఫెసర్ మహాలక్ష్మి



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఆహారం జీవనోపాధి కంటే చాలా ఎక్కువ అని, అది మధ్యవర్తిత్వం చేస్తుంది, విభజిస్తుంది, ఏకం చేస్తుంది, సహ జీవనాన్ని అనుమతిస్తుందని న్యూఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ విశ్వవి ద్యాలయంలోని చరిత్ర అధ్యయన కేంద్రం ప్రొఫెసర్ ఆర్. మహాలక్ష్మి అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో 'అన్నం బ్రహ్మోపస్థే' అనే అంశంపై సోమవారం ఆమె ఆతిథ్య ఉపన్యాసం చేశారు. డాక్టర్ మహాలక్ష్మి ఉపన్యాసం ఆహారం అందమైన చరిత్రను లోతుగా పరిశీలించడమే గాక, అంత రాలు, లింగం, సామాజిక-సాంస్కృతిక గతిశీలతతో సింహా వలోకం చేసింది. తమిళం, సంస్కృతం, పాళీ భాషల మూలాల నుంచి సేకరించిన ఆధా రాల ద్వారా, ఆహారాన్ని ఎలా సేకరిస్తారు, ఎవరికి అందుబాటులో ఉంటుంది, అది సంస్కృతి, గుర్తింపునకు రూపొందించే లోతైన మార్గాలను పరిశీలించింది.వంటకాలలో ప్రాంతీయ వైవిధ్యాలు, కొన సాగింపు.. రెండింటినీ ప్రతిబింబిస్తాయని, విభిన్నమైన తయారీ, వినియోగం శైలులు కాలక్రమేణా అభివృద్ధి చెందు తాయన్నారు. ఆహార సంప్రదాయాలు స్థిరమైనవి, మారవు అనే భావనకు విరుద్ధంగా, భారత ఉపఖండం లోపల, వెలు పల బాహ్య పరస్పర చర్యల ద్వారా పాక శాస్త్ర పద్ధతులు నిరంతరం ఎలా ప్రభావితమవుతాయో ఆమె వివరించారు. ఆహారం యొక్క లోతైన సంకేత, తాత్విక కోణాలను ప్రొఫె సర్ మహాలక్ష్మి ప్రస్తావిస్తూ, సంక్లిష్టమైన తాత్విక ఆలోచనలకు ఆహారాన్ని ఎలా సారూప్యంగా ఉపయోగిం చారో వివరించడానికి ఆమె వేదాలు, ఉపనిషత్తులు, నాట్యశాస్త్రం వంటి గ్రంథాలను ప్రస్తావిం చారు. భరతముని నాట్యశాస్త్రాన్ని ఉటంకిస్తూ, రుచి అనేది కేవలం ఇంద్రియ అనుభవం మాత్రమే కాదు, భావోద్వేగాలు, అర్థాల యొక్క సూక్ష్మమైన పరస్పర చర్య అని ఆమె సూత్రీకరించారు. మానసోల్లాస, యాజ్ఞవల్క్య స్మృతి వంటి గ్రంథాలను ఉటం కిస్తూ, ప్రొఫెసర్ మహాలక్ష్మి పురాతన భారతీయ వంటకాలు, ఆచార ఆహార పద్ధతులపై లోతైన అవగాహన కల్పించారు. వివిధ మాంసాలతో వండిన బియ్యం, ఆహార తయారీకి లోతైన ఆచార ప్రాముఖ్యత కలిగిన అశ్వమేధ వంటి ఆచారా లను వివరించారు. ఆహారం యొక్క అభివృద్ధి చెందుతున్న అవగాహనలను, ముఖ్యంగా ఆధునిక యుగంలో, ఆహారం విరివిగా లభించడం, పెరుగుతున్న అసమానతలు, వినియో గ పద్ధతుల చుట్టూ ఉన్న సంఘర్షణలతో కలిసి ఉంటుందని ప్రొఫెసర్ మహాలక్ష్మి తన ముగింపు వ్యాఖ్యలలో పేర్కొ న్నారు. చరిత్రకారులుగా, గతాన్ని అర్థం చేసుకోవడానికి మాత్రమే కాకుండా, వర్తమానం, భవిష్యత్తు గురించిన కథనాలను రూపొందించడానికి కూడా ఆహార చరిత్ర యొక్క విభిన్న కథనాలను ముందుకు తీసుకురావడం అత్యవసరమని ప్రొఫెసర్ మహాలక్ష్మి నొక్కి చెప్పారు.

రాకెట్ సైన్స్ టెక్నాలజీ పై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని మిర్జాపూర్(బి) జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు స్పేస్ ఇంజనీరింగ్ మరియు ఏరోనాటికల్ ఇంజనీరింగ్‌పై అవగాహనా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ అధ్యక్షతన జరిగిగిన ఈ కార్యక్రమానికి ఎస్ఆర్ఐసి రిటైర్డ్ జూనియర్ సైంటిస్ట్ డాక్టర్ రఘు వర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాకెట్ సైన్స్ అండ్ టెక్నాలజీ పై దృశ్య రూపంలో తెరపై చూపించి విద్యార్థులకు రఘు వర్మ చక్కగా వివరించారు. ఇస్రో చేసిన సేవలను గుర్తు చేస్తూ.. చంద్రయాన్ -3 సాధించిన విజయం, అది పంపిన చంద్రు డి ఛాయ చిత్రాలు అక్కడ లభించిన నీటి మూలకాలు తదితర విషయాలపై దృశ్య రూపంలో చూపించారు. విద్యా ర్థులు కాబోయే శాస్త్రవేత్తలని.. వారికి శాస్త్ర సాంకేతికపై ఇష్టం కలగాలనే ఉద్దేశంతో తన వంతుగా ఈ కృషి చేస్తున్న ట్టు చెప్పారు. ఇందుకు సహకరించిన ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన్ను పాఠశాల తరఫున హెచ్ఎం రాజ్ కుమార్ ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు.

నిరంతరం అభివృద్ధే లక్ష్యంగా పనిచేశా

- మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ నందారం నరసింహా గౌడ్



నవతెలంగాణ-అమీన్‌పూర్

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ.. ఐదేండ్లు ప్రజాసేవ చేసినట్టు అమీన్‌పూర్ మున్సి పల్ మాజీ వైస్ చైర్మెన్ నరసింహ గౌడ్ అన్నారు. అమీన ్పూర్ మున్సిపాల్టీ పరిధిలోని 12వ వార్డులో గల లక్ష్మీ సాయి మేడోస్ కాలనీలోని ఎల్ఎస్ఎం స్పోర్ట్స్ క్లబ్ వారి ఆధ్వర్య ంలో పోచమ్మ గుడి ప్రాంగణంలో ఆదివారం ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా యువకులు, కాలనీవాసులు భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం నర ్సింహ గౌడ్ మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏ ఒకటి తప్పకుండా నెరవేర్చనట్టు చెప్పారు. సుమారు రూ.50 లక్షలు తన సొంత నిధులతో పాటు ప్రభుత్వం ద్వారా వచ్చిన నిధులతో కాలనీల్లో మౌలిక వసతులు కల్పించినట్టు తెలిపారు. రాబోయే రోజు ల్లో కూడా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహాయ సహ కారాలతో ప్రజల అవసరాలను తీరుస్తానన్నారు. ప్రధానంగా అమ్మ వారి ప్రాంగణంలో ఈ ఆత్మీయ సమ్మేళనం ఏర్పా టుచేసి ఇంత పెద్దఎత్తున స్వాగతం పలికిన ఎల్ ఎస్ ఎం స్పోర్ట్స్ యువకులకు, కాలనీ వాసులకు ప్రత్యేక అభినం దనలు తెలి పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇంద్రేశం జ్ఞానేశ్వర్, సందీప్ గౌడ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, పలువురు సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి



నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్రంలో అమలవుతున్న కనీస వేతనాలు.. పెరుగుతున్న ధరలతో సరిపోక కార్మికులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే పెరిగిన ధరలకు అనుగుణంగా కనీసం రూ.26,000 ఇవ్వాలని సీఐటీయూ జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో కనీస వేతనాల క్యాంపెయిన్‌కి సంబంధించిన కరపత్రాలను సోమవారం విడదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న ధరలకనుగుణంగా కనీస వేతనం పెరగకపోవడంతో.. కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మికు లకు కనీస వేతనాలు పెంచకుండా పెట్టుబడిదా రులకు పారిశ్రామికవేత్తలకు, యజమానులకు మాత్రం మేలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. కార్మికులు ఉత్పత్తి చేస్తే ఉత్పత్తి జరుగుతుందని కార్మికులను కాదని పెద్దల కోసం పనిచేయడం సరికాదన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఒకటో తారీకు నుంచి ఏడో తారీఖు వరకు పెద్దఎత్తున కార్మికులను సమీకరించి ఆందోళనలను చేస్తామన్నారు. ఈనెల 7వరకు జరిగే కార్యక్రమాల్లో కార్మికులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కనీస వేతనం పెంచకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో సీఐటీయూ నాయకులు మహేంద్ర యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, ఆల్ఫ యూనియన్ జనరల్ సెక్రెటరీ రవి, మహీంద్రా ట్రాక్టర్స్ వైస్ ప్రెసిడెంట్ వంశీ, నాయకులు నరేష్ మహేష్ విజయ్ సూరి ఉమా మహేశ్వరరావు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
3
మంగళవారం | 04 మార్చి 2025 | www.navatelangana.com

గంగమ్మ విగ్రహ ప్రతిష్టాపనకు హాజరైన ఎమ్మెల్యే



నవతెలంగాణ-పాపన్నపేట

గంగమ్మ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు ఉన్నారు. సోమవారం మండల పరిధిలోని చిత్రియాల్ గ్రామ శివారులో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతన ఆలయం నిర్మాణం చేపట్టారు. ఈ ఆలయంలో గత మూడు రోజుల నుంచి గంగమ్మ విగ్రహ ప్రతిష్టాపనకు సంబంధించి ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. మూడవరోజు అమ్మవారి ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఆలయ ప్రాంగణంలో ఏంఎస్ఎస్ఓ నిధుల ద్వారా బోరును వేయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్, నాయకులు శ్రీకాంత్ అప్ప, రమేష్ గౌడ్, ఆకుల శ్రీనివాస్ గౌస్ పాషా, విట్టల్ రఘు, రాజయ్య. మోహన్, ఖరోద్దిన్, నగేష్, ఆలయ కమిటీ సభ్యులు, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

అంత్యక్రియలలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతారెడ్డి



నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని పిల్లుట్ల గ్రామంలో ఆదివారం ప్రమాదవశత్తు మరణించిన పీల్డ్ అసిస్టెంట్ జోగు రాములు కుటుంబాన్ని సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి పరామర్శించి ఓదార్చారు. అనంతరం నిర్వహించిన రాములు అంత్యక్రియలలో ఎమ్మెల్యే సునీతారెడ్డి స్వయంగా పాల్గొని బాధిత కుటుంబానికి భరోసానిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ పీల్డ్ అసిస్టెంట్‌గా జోగు రాములు పిల్లుట్ల, లింగోజీగూడ, లింగోజీగూడ తండా గ్రామస్తులకు ఎనలేని సేవలను అందించారని అతని మరణం బాధాకరమన్నారు. ప్రభుత్వం తరుపున బాధిత కుటుంబానికి రావాల్సిన అన్నిరకాల ప్రయోజనాలను త్వరితగతిన అందించేలా చర్యలు చేపట్టాలని ఏపీఓ అనిల్ కుమార్‌కు ఆమె సూచించారు. ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్ సులోచన నర్సింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ చింత స్వామి, కమ్మరి సురేష్, బుర్ర పెద్దపోచగౌడ్,తలారి యాదగిరి, హెడ్ కానిస్టేబుల్ జనుముల నెల్లూరు, తదితరులు పాల్గొన్నారు.

పీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి బాసటగా నేతలు

- ఆర్థికంగా అండగా నిలిచిన నాయకులు



నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని పిల్లుట్ల గ్రామంలో ప్రమాదవశత్తు మరణించిన పీల్డ్ అసిస్టెంట్ జోగు రాములు కుటుంబానికి సోమవారం పలువురు నేతలు తనవంతు సహకారాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి పలువురు బాసటగా నిలిచారు. ఇదే గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికురాలు రెడ్డిపల్లి రామమ్మ కుటుంబానికి నాయకులు ఆర్థిక సహకారం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పటాన్‌చెరుకు చెందిన నీలం మధు ముదిరాజ్ ఒక్కో బాధిత కుటుంబానికి రూ.5 వేల చొప్పున రూ.10 వేల ఆర్థిక సహాయన్ని స్థానిక నాయకుల ద్వారా అందజేశారు. బీజేపీ గ్రామకమిటీ తరుపున రెండు కుటుంబాలకు రూ.6 వేల ఆర్థిక సహకారం అందజేశారు. కమ్మరి నరేందర్, పెద్దపులి రవి, బొంది శ్రీనివాస్ గౌడ్, చింత స్వామి, బబ్బురి వెంకటేష్ యాదవ్ తమవంతు ఆర్థికసాయం అందజేశారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర మురళీ గౌడ్ తనవంతు సహాయంగా పీల్డ్ అసిస్టెంట్ రాములు కుటుంబానికి రూ.5 వేలు, రెడ్డిపల్లి రామమ్మ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించి ఆర్థికంగా బాసటగా నిలిచారు. బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన దాతలను గ్రామస్తులు అభినందించారు.

ఇమాంపూర్‌లో ఘనంగా రేణుక ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలు

- మాజీ ఉప సర్పంచ్ బక్క సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-తూప్రాన్

ఇమాంపూర్‌లోని రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో సోమవారం బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమాంపూర్ తాజా మాజీ ఉప సర్పంచ్ బక్క సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇమాంపూర్ గ్రామ గౌడ సంఘం నాయకులు, సంఘ సభ్యులు, మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

కుర్తివాడలో విద్యార్థుల స్వయంపాలన



నవతెలంగాణ-పాపన్నపేట

మండల పరిధిలోని కుర్తివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యాశాఖ మంత్రిగా దీక్షిత, జిల్లా కలెక్టర్ గారమ్య, అడిషనల్ కలెక్టర్‌గా ఇమ్రాన్, ఆర్డెడిగా కావ్య శ్రీ, డీఈవోగా సతీష్, ఎంఈఓగా శ్రీహారిక, ప్రధానోపాధ్యాయులుగా అభినయ్ వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి



నవతెలంగాణ-శివ్వంపేట

ఇంటిలో నుంచి వెళ్లిన వ్యక్తి చెరువులో శవమై తేలిన సంఘటన మండలంలోని బిజిలీపూర్ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బిజిలిపూర్ గ్రామానికి చెందిన నెల్లూరు సాయిలు (29) ఈ నెల 1వ తేదిన ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు. మద్యం మత్తులో నెల్లూరు గ్రామ శివారులోని వీరప్ప చెరువులోకి చేపల వేటకు వెళ్లి ఉంటాడని మృతుని బంధువులు అనుమానం వ్యక్తం చేయగా, మృతుని కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యార్థికి దూరం భారం కాకుండా సైకిల్ బహుకరణ

- మండల విద్యాధికారి యాదగిరి



నవతెలంగాణ-వెల్దుర్తి

వెల్దుర్తి మండల పరిధి మానేపల్లి గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదివే విద్యార్థిని వరమ్మకు సైకిల్‌ను బహుకరించారు. ప్రతిరోజు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న అందుగులపల్లి నుంచి మానేపల్లికి బడికి కాలినడకన రావడం గమనించిన పాఠశాల ఉపాధ్యాయుడు ఏ.అమోస్ పెద్ద మనసుతో విద్యార్థికి సైకిల్‌ను బహుకరించారని ఎంఈఓ యాదగిరి సోమవారం తెలిపారు. ఎస్‌జిఎఫ్ 2024 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో రెండో స్థానంలో నిలిచిన అదే పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఏ.నందిని విద్యార్థికి సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సీతారాం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కౌసల్య ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

- హవేలీ ఘనపూర్ తహసిల్దార్ సింధు రేణుక



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హవేలి ఘనపూర్ తహసిల్దార్ సింధు రేణుక హెచ్చరించారు. సోమవారం మండలం కేంద్రంలోని సర్వే నెంబర్ 403 లో సుమారు నాలుగు ఎకరాల భూమిని ఆక్రమించడానికి ప్రయత్నిస్తే రెవెన్యూ, పోలీసుల సహకారంతో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వ భూములలో చట్ట విరుద్ధంగా ఆక్రమిస్తే ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హవేలీ ఘనపూర్ ఎస్సై సత్యనారాయణ, ఏఎస్ఐ సమీఉద్దీన్, మండల ఆర్ఐ ఆబేద్, మండల సర్వే రమేష్, సిబ్బంది నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

మహిళల రెక్కల కష్టం గద్దలపాలు



నవతెలంగాణ-టేక్మాల్

మహిళల రెక్కల కష్టం గద్దలు తన్నుక పోయినట్లు ఉంది. టేక్మాల్ మండలంలో ఒకటి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఒకే వస్త్రధారణ కోసం యూనిఫాంలు పంపిణీ చేసింది. టేక్మాల్ మండల పరిధిలోని ఆయా పాఠశాలల్లో చదువుతున్న, ప్రాథమిక పాఠశాలలు 42 ప్రాథమికోన్నత పాఠశాలలు 7, ఇవి కాక ఆశ్రమ గిరిజన పాఠశాల, కస్తూరిబా గాంధీ విద్యాలయం, తెలంగాణ మోడల్ స్కూల్ వంటి విద్యావ్యవస్థలో 4411 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వీరికి 2024-25 విద్యా సంవత్సరానికి ఏకరూప దుస్తుల పంపిణీ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఇందిరా మహిళ క్రాంతి గ్రూపులలో ఉన్న లీడర్లకు దుస్తులను కుట్టేందుకు బాధ్యతలను అప్పగించింది. గతంలో ఒక విద్యార్థికి ఒక జత బట్టలు కుడితే రూ.50ల చొప్పున కుట్టుకూలీ అందించింది. ఈ సంవత్సరం 2024-25 సంవత్సరంకు ఒక జత బట్టలు కుట్టడానికి రూ.75ల చొప్పున ఇస్తామని జీవో కాపీ వచ్చిందని అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ కాపీలను చూపించి డ్రెస్సులు కుట్టించే బాధ్యతలను ఆయా గ్రూపు సభ్యులకు అందజేశారు. గ్రూపు సభ్యులు దర్జీలను ఎంపిక చేసుకొని వారికి విద్యార్థుల కొలతలను ఇచ్చి బట్టలు కుట్టే బాధ్యతను అప్పజెప్పారు. తమకు అప్ప చెప్పిన బాధ్యతను మహిళా సంఘాలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని రాత్రింబవళ్లు, రెక్కలు ముక్కలు చేసుకొని కష్టపడ్డారు. కండ్లు కాయలు కాచే లాగా, కాళ్లు చేతులు తిమ్మిర్లు ఎక్కినా, అనారోగ్య బారిన పడినప్పటికిని, విద్యార్థులకు దుస్తులు సకాలంలో అందించేందుకు కష్టపడి కుట్టించి, దుస్తులను సకాలంలో అప్పజెప్పారు. జూన్‌లో కుట్టించిన జత బట్టలు అప్పజెప్పితే 2025 ఫిబ్రవరి మాసం వరకు బిల్లులు రాలేదని పలువురు మహిళా సంఘం సభ్యులు, దర్జీలు ఐకెపి మండల కార్యాలయానికి వచ్చి ఏపీఎంను నిలదీశారు. సుమారు 8 నెలలుగా డబ్బుల కోసం ఎదురు చూశామని, యూనిఫాం కుట్టిన డబ్బులు రూ50 లు మాత్రమే చెల్లించారని, మిగతా రూ.25లు పంగనామం పెట్టారని వారు వాపోయారు. మొదట జీవో కాపీ ఎందుకు చూపించారని తర్వాత రూ.25లు ఎందుకు కట్ చేసుకున్నారో వివరణ ఇవ్వాలని ఏపీఎంను నిలదీశారు. పై అధికారుల వివరణ తీసుకొని చెబుతానని ఏపీఎం సమాధానమిచ్చారు. తమను నమ్మించి మోసం చేసి ఒక జత యూనిఫామ్‌కు రూ.25లు ఎగనామం పెట్టిన అధికారులపై చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాల సభ్యులు జిల్లా ఉన్నతాధికారులను అధికారులను కోరారు.

ఎండాకాలం జర భద్రం

- పిహెచ్సి మెడికల్ అధికారిని డాక్టర్ శిరీష, డాక్టర్ సౌజన్య



నవతెలంగాణ-వెల్దుర్తి

ఎండాకాలంలో పలు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిహెచ్సి మెడికల్ అధికారిని డాక్టర్ శిరీష, డాక్టర్ సౌజన్యలు సూచించారు. వేసవి కాలం మొదలవడంతోనే ఎండలు దంచి కొడుతున్నాయని వారు తెలిపారు. ఫిబ్రవరి నెలాఖరు వరకు కూడా గరిష్ట స్థాయిలోనే నమోదైన ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తున్నదన్నారు. రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మండుతున్న ఎండలతో తల్లడిల్లుతున్న జనాలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తీవ్రత పెరుగుతున్నందున తప్పనిసరిగా ఇండ్ల నుంచి బయటకు వచ్చేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారని వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో వెళ్లాల్సి వస్తే గొడుగులు, టోపీలు, స్కార్ఫులను, తలపై ధరించాలని సూచించారు. ఎండ వేడిమి నుంచి ఉపశయనం పొందేందుకు నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. ఎండలో ఎక్కువ తిరిగినప్పుడు కొబ్బరి నీళ్ళు, నిమ్మ, చెరుకు రసం, పండ్లు తీసుకోవడంతో పాటు ఓ.ఆర్ఎస్‌ను వాటర్‌లో కలుపుకొని తాగితే మంచిదన్నారు. మధ్యాహ్నం సమయంలో పిల్లలు ఆడుకునేందుకు అనుమతించొద్దు అని తల్లిదండ్రులకు సూచించారు.

వేసవిలో తీసుకోవలసిన ఆహారం

పోషక విలువలు ఉన్న ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని, పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు అధికంగా తీసుకోవాలన్నారు. మద్యం, కాఫీ, టీ, ధూమపానానికి దూరంగా ఉండాలన్నారు. మసాలాలు తగ్గించాలని, కొవ్వు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. చికెన్, మటన్ వంటి వాటిని వేసవిలో తీసుకోకపోవడమే మంచిదన్నారు. తరచు నీటిని తీసుకోవాలని సూచించారు.

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు

- హాజరుకానున్న 163 మంది విద్యార్థులు
- నిమిషం దాటిన అనుమతించం
- ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు



నవతెలంగాణ-వెల్దుర్తి

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఎగ్జామ్స్ చీఫ్ సూపరింటెండెంట్, రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు. ఈ నెల 5 నుంచి 25 వరకు ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ పరీక్షలకు మండల కేంద్రంలోని రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని శ్రీనివాసులు తెలిపారు. పరీక్షలకు చెందిన నియమాలు నిబంధనలు విద్యార్థులు వ్యవహరించాల్సిన ప్రవర్తన పై ఆయన వివరించారు. నిర్దేశించిన సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. నిమిషం ఆలస్యమైన అనుమతించని విధానం అమలులో ఉందన్నారు. పరీక్షలకు హాజరయ్యే ప్రతి విద్యార్థికి విద్యార్థి తనకు కేటాయించిన పరీక్ష కేంద్రానికి అరగంట ముందుగానే చేరుకోవాలని సూచించారు. పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్ సరిగా రాసే పెన్సిల్లు పరీక్ష ప్యాడ్ లాంటి సామాగ్రిని మాత్రమే వెంట తెచ్చుకోవాలన్నారం. ఎటువంటి ఎలక్ట్రానిక్స్ వస్తువులను, వాచ్‌లకు అనుమతి లేదన్నారు. ఎటువంటి మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేదని హెచ్చరించారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాల వెల్దుర్తిలోని చదివే ప్రథమ ద్వితీయ 163 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థులు 11 మందికి శ్రీ రాయరావ్ సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కళాశాల లెక్చరర్స్ పరీక్ష హాల్లో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. పరీక్ష కేంద్రానికి 100 మీటర్ల దూరంలో జిరాక్స్ సెంటర్లకు, మైక్ సౌండ్‌కు అనుమతి లేదన్నారు. 144 సెక్షన్ అమలు ఉంటుందన్నారు.

కంచన్ పల్లిలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-కౌడిపల్లి

కౌడిపల్లి మండల్ కంచన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చదువు చెప్పారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఒకరోజు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుల వలె పిల్లలకు పాఠాలు బోధిస్తూ ఉత్సాహం కనబరిచారు. ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఎంతో ఆదర్శమని ఉపాధ్యాయులు రోజు తమకు పాఠాలు నేర్పించడం వెనుక ఎంతో కృషి శ్రమ దాగి ఉందని తెలిసి వచ్చిందన్నారు తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులుగా సంజన, డీఈవోగా అఖిల్, ఎంఈఓగా విష్ణువర్ధన్, మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ ,రమేష్, శ్రీరామ మూర్తి నాయుడు, నర్ర శ్రీనివాస్, కృష్ణంరాజు, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో సీసీ రోడ్డు



నవతెలంగాణ-నిజాంపేట

స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో నార్లాపూర్ గ్రామంలో సీసీ రోడ్లు వేయడం జరుగుతుందని తాజా మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి తెలిపారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో సీసీ రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. సీసీ రోడ్ల కోసం రూ.17.50 లక్షల నిధులను ఎమ్మెల్యే మంజూరు చేయడం జరిగిందని, గతంలో రూ.8 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు వేయడం జరిగిందన్నారు. ఎంపీ నిధులు రూ.5 లక్షలతో సిసి రోడ్లు వేయించడం జరిగిందన్నారు. గ్రామంలో 50 శాతం సిసి రోడ్లు వేశామని ఇంకా 50 శాతం వేయాల్సి ఉందన్నారు. తాను గెలిచిన తర్వాత ప్రతి గల్లీలో సిసి రోడ్లు వేయడం జరిగిందని, ముఖ్యంగా దళిత వాడలలో ప్రతి వాడకు సిసి రోడ్డు వేయించానన్నారు. గతంలో ఎక్కడ చూసినా గ్రామంలో ఇరుకు రోడ్లు ఉండేవని, డ్రైనేజీలు లేవని, తాను గెలిచిన తర్వాత డ్రైనేజీలు, సీసీ రోడ్లు వేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. గ్రామస్తులు కూడా సహకరించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని స్థలాలు ఇచ్చి సిసి రోడ్డు వేయించుకున్నట్లయితే వారి స్థలానికి విలువ పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట పట్టణ అధ్యక్షుడు ఎండి నజీరుద్దీన్, రాజేందర్ గౌడ్, నాగరాజు, మధు, బాలయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



నిరుద్యోగ యువతకు వివిధ కోర్సుల్లో ఉచిత శిక్షణ

- స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ సంస్థ ప్రతినిధి వసంతరాణి



నవతెలంగాణ-మనోహరాబాద్

నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పన కోసం స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ఆద్వర్యంలో ఉచిత శిక్ష కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ట్రైనింగ్ ఆఫీసర్ వసంతరాణి, డిప్యూటీ ట్రైనింగ్ ఆఫీసర్లు లలిత, వెంకటేశ్వర్లులు తెలిపారు. మనోహరాబాద్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వసంతరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సహకారంతో మూడు నెలల పాటు నిర్వహిస్తున్న ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. చదువుతో సంబంధం లేకుండా అలాగే 18 సంవత్సరాల పై బడిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టే శిక్షణ కార్యక్రమం యాదాద్రి భువనగిరి జిల్లా బూదాన్ పోచంపల్లి మండలంలోని జలాల్‌పూర్‌లో ఉంటుందని తెలిపారు. మహిళలు కుట్లు అల్లికలు లాంటివే కాకుండా సుమారు 45 రకాల కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. శిక్షణ అనంతరం వారికి ఉద్యోగ అవకాశాలను కూడా కల్పించనున్నట్టు తెలిపారు.

100 మంది ఉంటే ఇక్కడే శిక్షణ

ఇక్కడే వంద మంది వరకు శిక్షణ పొందేందుకు ముందుకు వస్తే వారి కోసం ఇక్కడే ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి శిక్షణను ఇవ్వనున్నట్టు వసంతరాణి తెలిపారు. శిక్షణ అనంతరం నిరుద్యోగులు ఉద్యోగాలు పొందిన తరువాత రెండు నెలల పాటు ఉద్యోగం చేస్తున్నట్టు సాలరీ సర్టిఫికేట్‌ను చూపిస్తే అలాంటి వారికి సపోర్ట్ మని కింద మూడు నెలల పాటు శిక్షణలో ఇచ్చే మూడు వేల రూపాయలను వారికి ఇవ్వనున్నట్టు తెలిపారు. పూర్తి వివరాలకు 9493012926కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉపాదిని పొందాలన్నారు. అనంతరం మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో బాలికలకు వివిధ రకాల కోర్సులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీవో కృష్ణమూర్తి, ఎంపీవో లక్ష్మినర్సింలు, ఏపీవో ఆదినారాయణ, ఐకేపీ ఏపీఎం పెంటాగౌడ్, పంచాయతీ కార్యదర్శి రూపాగౌడ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

పుట్టకొట్ల పాఠశాలను సందర్శించిన డీఈవో రాధాకిషన్



నవతెలంగాణ-తూప్రాన్

పట్టణంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలను డీఈవో రాధాకృష్ణ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పీకే స్టెప్ ఫౌండేషన్ వారు అందించిన కంప్యూటర్‌లను పరిశీలించారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు నేటి జనరేషన్‌కు తగ్గట్లుగానే కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుటకు ఓ ప్రైవేటు ఫౌండేషన్ వారు అందించిన కంప్యూటర్లు దోహద పడతాయని డీఈఓ తెలిపారు. విద్యార్థుల కంప్యూటర్ పరిజ్ఞానాన్ని గమనించిన డీఈవో విద్యార్థుల అద్భుత ప్రదర్శనను, తెలివితేటలను చూసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులకు డీఈవో రాధాకిషన్ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఎంఈఓ పర్వతీ సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.లక్ష్మణ్, ఈకే స్టెప్ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోతులబోగూడలో వెంకట్రాంరెడ్డి ఆర్థికసాయం



నవతెలంగాణ-పాపన్నపేట

ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని మల్లంపేట గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం మల్లంపేట గ్రామానికి చెందిన గంగన్నోల్ల రత్నయ్య (55) కూలీ పనులు చేసుకుంటున్నాడు. ఆదివారం రాత్రి ఇంట్లో భోజనం చేసి అదే గ్రామంలో తన కూతురి ఇంటి వద్ద ఎవరు లేకపోవడంతో కూతు రు ఇంట్లో నిద్రించేందుకు వెళ్లాడు. సోమవారం ఉదయం ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో స్థానికులు చూడగా రత్నయ్య ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబీకులకు సమాచారం అందించారు. పోలీసులు ఘట నా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. తన తండ్రి మృతిపై అనుమానం ఉందని కూతురు ఉషాల చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అంత్యక్రియలకు తక్షణ సహాయం అందజేత



నవతెలంగాణ-శివ్వంపేట:

ప్రమాదవశత్తు మృతి చెందిన పిల్లుట్ల గ్రామ పీల్డ్ అసిస్టెంట్ జోగు రాములు కుటుంబాన్ని మండల ఉపాధి హామీ బృందం సోమవారం పరామర్శించారు. రాములు మృతదేహాన్ని సందర్శించి, మృతుని భార్య పిల్లలను ఓదార్చి, విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి అంత్యక్రియలకు అందించే తక్షణ సహాయం రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని ఏపీఓ అనిల్ కుమార్ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఏపీఓ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా పీల్డ్ అసిస్టెంట్‌గా రాములు సేవలందిస్తూ అధికారుల మెప్పును, గ్రామస్తుల మన్ననలను అందుకున్నారన్నారు. అందరిలో కలుపుగోలుగా ఉండే పీల్డ్ అసిస్టెంట్ రాములు మరణించడం బాధాకరమన్నారు. ఆయన కుటుంబానికి తామంతా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పీల్డ్ అసిస్టెంట్‌ల సంఘం ప్రతినిధులు దేవేందర్, సంజీవ చారి, నాగరాజు గౌడ్, కృష్ణ, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు గ్రామపంచాయతీ కార్యదర్శులు నగేష్, మహిపాల్, కృష్ణ, తదితరులు రాములు కుటుంబాన్ని పరామర్శించారు.

వీరప్ప కుటుంబానికి అండగా ఉంటాం

ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ -పాపన్నపేట

ఇటీవల గుండెపోటుతో మరణించిన పాపన్నపేట హెడ్ కానిస్టేబుల్ వీరప్ప కుటుంబానికి పోలీసు శాఖ అండగా ఉంటుందని ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం వీరప్ప భార్య నాగప్పగారి బుజ్జమ్మకు భద్రత ద్వార విడుదలైన రూ.8 లక్షల చెక్కును ఎస్పీ కార్యాలయంలో అందజేశారు. వీటితో పాటు విడో ఫండ్ రూ.10 వేలు, కార్పస్ ఫండ్ రూ.50 వేలు చెక్కుల రూపంలో ఇచ్చారు మిగతా బెనిఫిట్స్ సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సంధర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు కుటుంబాల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటామని చెప్పారు. సమాజం కోసం రాత్రింబవళ్ళు సేవలు అందిస్తున్న పోలీసుల భద్రత తమ బాధ్యత అని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, ఏఓ మణి, సూపరింటెండెంట్ అనురాధ, జూనియర్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు

ఎంపీ పెళ్లి రోజు సందర్భంగా అన్నదానం



నవతెలంగాణ-తూప్రాన్

మెదక్ ఎంపీ రఘునందన్ రావు వివాహ వార్షికోత్సవం సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు భూమన్నగారి జానకిరామ్ గౌడ్ సోమవారం అన్నదానం చేశారు. స్థానిక సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ బిజెపి నాయకులు, రఘునందన్ రావు అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో సిద్దిపేట విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-సిద్దిపేట

హైదరాబాదులోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగిన 13వ ఓపెన్ స్టేట్ లెవెల్ ఇంటర్ స్కూల్స్ తైక్వాండో ఛాంపియన్షిప్‌లో సిద్దిపేట జిల్లా తైక్వాండో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి12 మెడల్స్ సాధించారనీ జిల్లా తైక్వాండో కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. సబ్ జూనియర్ విభాగంలో ప్రనిక్ష, సాత్విక్ రెడ్డి, సుధామ్స్ రెడ్డి, అవినాష్, విజయ శ్రీ, నరసింహ గోల్డ్ మెడల్ సాధించగా జశ్విత శ్రీ, దీక్షిత, రోష్నిత్ రెడ్డి, చైతన్య, హర్షవర్ధన్, హర్షిత్ సాయి బ్రాంచ్ మెడల్ సాధించగా, జూనియర్ విభాగంలో పృథ్వీరాజ్ సిల్వర్ మెడల్ సాధించాడనీ తెలిపారు. తైక్వాండో గౌరవ అధ్యక్షులు వేలేటీ రాధాకృష్ణశర్మ, ఉపాధ్యక్షులు డాక్టర్ పి.రామ్మోహన్ విద్యార్థులను అభినందించారు.

తప్పుడు సమాచారంతో దర్శనమిచ్చిన బోర్డులు

నవతెలంగాణ-సిద్దిపేట





పట్టణంలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ అర్బన్, రూరల్ కార్యాలయాల వద్ద ఏర్పాటుచేసిన సమాచార హక్కు చట్టం బోర్డుల్లో ప్రజలకు తెలిసే విధంగా అధికారుల వివరాలు, పేర్లు, ఫోన్ నంబర్‌లు రాయించాలి. కానీ రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద ఉన్న సమాచార హక్కు చట్టం బోర్డుపై అధికారుల పేర్లు ఎప్పటివో ఉండగా, రాసి ఉన్న ఫోన్ నెంబర్లు పనిచేయడం లేదు. అదేవిధంగా అర్బన్ కార్యాలయం వద్ద ఉన్న బోర్డుపై ఫోన్ నెంబర్లు పనిచేయడం లేదు. సమాచార హక్కు చట్టం ప్రజలందరికీ అండగా ఉండగా, ఇక్కడ మాత్రం అధికారుల పేర్లు, ఫోన్ నెంబర్లు ప్రజలకు ఉపయోగకరంగా లేవు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వాటిని సరి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజల కోరుతున్నారు.

కేసీఆర్‌కు ప్రసాదం అందించిన మాజీ జెడ్పీటీసీ



నవతెలంగాణ-గజ్వేల్

తమిళనాడు తిరువన్నమలై అరుణాచల ఆలయ క్షేత్రములో ఇటీవల పూజలు నిర్వహించి కేసీఆర్ ఆయురా రోగ్యాలతో ఉండాలని అక్కడ నుంచి మర్కుక్ మండలం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి కేసీఆర్‌ను కలిసి అరుణా చలం ప్రసాదాలు అందించారు. సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రైతుల బతుకులు బాగుపడాలంటే త్వరలో తెలంగాణ ముఖ్యమంత్రి మరోసారి కేసీఆర్‌ను చూడాలని గజ్వేల్ ప్రజలతోపాటు తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నట్లు చెప్పారు. అదేవిధంగా గత నెలలో కేసీఆర్ జన్మదిన సందర్భంగా అరుణాచల దేవాలయంలో ప్రత్యేక పూజలు కూడా చేయించారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-తొగుట

మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన బెజ్జనమైన కనకయ్య భార్య పోచమ్మ (35) ఆకస్మిక మరణం కలిచి వేసిందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం పోచమ్మ మరణించగా ఆమె పార్థీవ దేహానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షులు పులి గారి శివయ్య రైతుబంధు మాజీ అధ్యక్షులు బండారు స్వామి గౌడ్, నాయకులు తొగుట రాజి రెడ్డి, పిట్ల వెంకటయ్య, బెజ్జనమైన శ్రీనివాస్, నర్సింలు, తదితరులు ఉన్నారు.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు



నవతెలంగాణ-సిద్దిపేట

హైదరాబాద్ నివాసంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసినట్లు జిల్లా నూతన అధ్యక్షులు బైరి శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొత్తపల్లి వేణుగోపాల్, మాజీ కౌన్సిలర్ బాసన్ గారి వెంకట్, సీనియర్ నాయకులు గుండ్ల జనార్దన్, కనకరాజు, రూరల్ మండల అధ్యక్షుడు సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

'తర్పణం' కవితకు ద్వితీయ బహుమతి

నవతెలంగాణ-సిద్దిపేట



ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా సంధ్య - యానాం, చిన్ని నారాయణ రావు ఫౌండేషన్ నెల్లూరు సంయుక్తంగా నిర్వహించిన వచన కవితల పోటీలో సిద్దిపేటకు చెందిన వెన్నెల సాహితీ సంగమం ప్రధాన కార్యదర్శి పర్కపెల్లి యాదగిరి రచించిన " తర్పణం " కవితకు ద్వితీయ బహుమతి లభించింది. ఈ సందర్భంగా వెన్నెల సాహితీ సంగమం అధ్యక్షులు వంగర నరసింహారెడ్డి, జీడిపల్లి రాంచందర్ రావు, వంగా గాలిరెడ్డి, మహమూద్ పాషా, కొండి మల్లారెడ్డి, అశోక్ రాజు, త్రివిక్రమశర్మ, మహిపాల్, మహేందర్, రాజు ఆయనను అభినందించారు.

ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ఉత్సవాలు

-మంగళవారం వైభవంగా కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ-వర్గల్



వర్గల్ మండల కేంద్రంలో సోమవారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి గౌడ సంఘం ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, హెూమాధి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు జరగనుండగా, ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. కాగా ఆలయం వద్ద రేణుక ఎల్లమ్మ కళ్యాణం, మహిళల బోనాల సమర్పణ, వన భోజనం తదితర కార్యక్రమాలు జరగనున్నట్లు క్షేత్ర నిర్వాహకులు, మాజీ జెడ్పీటీసీ తాళ్ల సుధారాణి ప్రభుదాస్ గౌడ్ పేర్కొన్నారు. కాగా మొదటి రోజు జరిగిన ఉత్సవ అంకురార్పణ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మక్తాల యాదగిరి గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ గజ్వేల్ ప్రవీణ్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు కొండల్ గౌడ్, సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

వివాహ మహోత్సవానికి హజరైన నాయకులు

నవతెలంగాణ-మర్కుక్



బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ బావమర్ది రమ్య-నరేష్ వివాహ మహోత్సవ గజ్వేల్ లోని ఓ ప్రయివేటు పంక్షన్ హాల్‌లో సోమవారం జరిగింది. ఈ వివహ మహోత్సవానికి మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, ముదిరాజ్ సంఘం జగదేవపూర్ మండలాధ్యక్షులు రాగుల రాజు ముదిరాజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాలకృష్ణ , నాయకులు కర్ణాకర్, జి.బాలకృష్ణ, సుధాకర్, శ్రీశైలం, తదితరులున్నారు.

శివకుమార్ కుటుంబాన్ని ఆదుకోవాలి

-రానే బ్రేక్ లైన్ మైత్రి అసోసియేషన్ సభ్యులు బండ్ల స్వామి

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామానికి చెందిన క్యాన్సర్ భారీన పడిన మల్యగళ్ళ శివకుమార్ కుటుంబాన్ని ఆదుకు నేందుకు స్వచ్ఛంద సంస్థలు, మానవతవాదులు ముందు కు రావాలని రానే బ్రేక్ లైన్ మైత్రి అసోసియేషన్ సభ్యులు బండ్ల స్వామి అన్నారు. సోమవారం శివకుమార్ కుటుంబాన్ని ఆయన పరామర్శించి రూ. 5వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. శివకుమార్‌కు అతనికి భార్య ఊర్మిళ, ముగ్గురు కూతుర్లు ఇద్దరు కవలలు దివ్య దీపిక మరో కూతురు అక్షయ ఉన్నారని తెలిపారు. మానవతవాదులు, ప్రభుత్వము ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని వారి పిల్లల చదువులకు ఆర్థిక తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యు లుకాల్వ రవికుమార్, ఆర్ శ్రీనివాసరావు,ఎస్.వెంకట రామారావు పాల్గొన్నారు.

పరీక్షలే జీవితం కాదు

- మానసిక ఆందోళన వద్దు.. ప్రశాంతమైన ఆలోచనలతో పరీక్షలు రాయండి
- జిల్లా ఇంటర్ విద్యాధికారి రవీందర్ రెడ్డి
- 43 సెంటర్లు, హాజరు కానున్న 20,595 మంది విద్యార్థులు

పరీక్షలే జీవితం కాదు. పరీక్షలు అంటే మానసిక ఆందోళన వద్దు, ప్రశాంతమైన ఆలోచనలతో ఇంటర్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు పరీక్షలు రాయాలని జిల్లా ఇంటర్ విద్యార్థికారి రవీందర్ రెడ్డి సూచించారు. ఈనెల ఐదు నుంచి జరగనున్న ఇంటర్ పరీక్షలపై రవీందర్ రెడ్డితో నవతెలంగాణ ముఖాముఖి.



నవతెలంగాణ-సిద్దిపేట

నవతెలంగాణ: ఎప్పటి నుంచి పరీక్షలు ప్రారంభ మవుతు న్నాయి..? ఎంతమంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు ..?

అధికారి: ఈనెల 5 నుంచి పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. జిల్లావ్యాప్తంగా ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరానికి చెందిన 20,595 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. మొదటి సంవత్సరం జనరల్ విభాగంలో 7161 మంది, ఒకేషనల్ విభాగంలో 2619 మంది, మొత్తంగా 9780 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. ద్వితీయ సంవత్సరంలో జనరల్ విభాగంలో 8243 మంది, ఒకేషనల్ విభాగంలో 2572 మంది, మొత్తంగా 10,815 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.

నవతెలంగాణ: పరీక్ష సమయం ఎప్పటి నుంచి ఎప్పటి వరకు..?

అధికారి: పరీక్షా సమయం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు. విద్యార్థులను 8 గంటల 15 నిమిషాల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుంది. 12 గంటల వరకు విద్యార్థులను సెంటర్ నుంచి బయటకు పంపించడం జరగదు.

నవతెలంగాణ : ఒక నిమిషం నిబంధన అమలులో ఉందా..?

అధికారి : ఇప్పటివరకు అలాంటి సూచనలు బోర్డు నుంచి ఇంకా ఇవ్వలేదు, కానీ విద్యార్థులు ఒక గంట ముందే అనగా 8 గంటలకే తమకు కేటాయించిన సెంటర్‌కు చేరుకొని, ఇలాంటి హడావుడి లేకుండా పరీక్షా కేంద్రంలో కొంత సేపు ప్రశాంతంగా కూర్చుంటే, పరీక్షలు బాగా రాయడానికి అవకాశం ఉంటుంది.

నవతెలంగాణ: పరీ క్షలు నిర్వహణకు ఎలాంటి కమిటీలు ఉన్నాయి..?

అధికారి : జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, నాతో పాటు, సీనియర్ ప్రిన్సిపాల్, లెక్చరర్‌తో హై పవర్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. పరీక్షల నిర్వహణపై ఎప్పటికప్పుడు పరిశీలన ఉంటుంది.

నవతెలంగాణ: పరీక్షల నిర్వహణకు ఎంతమంది సిబ్బందిని నియమించారు..? ఎన్ని సెంటర్లు..?

అధికారి: జిల్లావ్యాప్తంగా 43 సెంటర్లు ఏర్పాటు చేశాము. అందులో 29 ప్రభుత్వ విద్యాసంస్థలు కాగా, 14 ప్రయివేట్ విద్యాసంస్థల్లో సెంటర్లు ఏర్పాటు చేశాము. పరీక్షలను సజావుగా నిర్వహించడానికి 43 మంది సీఎస్, 43 మంది డివో, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ సిబ్బందిని నియమించాము. 600 మంది ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేశాము. ఐదు శాతం బఫర్‌గా అధికారులను అందుబాటులో ఉంచాం. ప్రతి సెంటర్ వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది.

నవతెలంగాణ: సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారా..?

అధికారి : ప్రతి పరీక్షా కేంద్రంలో 5 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రశ్న పత్రాలు విప్పే ప్రిన్సిపల్ గదిలో ఒకటి, ఎంట్రన్స్ గేటు వద్ద ఒకటి, వరండాలలో మిగతా మూడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. ఈ సీసీ కెమెరాలు ఇంటర్ బోర్డు కార్యాలయంలో ఉన్న కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానమై ఉంటాయి.

నవతెలంగాణ: ఆన్ లైన్ హాల్ టికెట్లను అనుమతి ఇస్తారా..?

అధికారి: కళాశాలలో ఇచ్చే హాల్ టికెట్లు తోపాటు, విద్యార్థులు ఆన్ లైన్ టీజీబీఐఈ వెబ్ సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్లు కూడా పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుంది. ప్రిన్సిపల్ సంతకం లేకున్నా అనుమతించాలని సీఎస్‌లకు ఆదేశాలు ఇచ్చాము. విద్యార్థుల మొబైల్ నంబర్లకు హాల్ టికెట్ డౌన్లోడ్ లింక్‌ను కూడా పంపించడం జరిగింది.

నవతెలంగాణ: ప్రశ్నాపత్రాలపై సీరియల్ నంబర్ వస్తున్నాయా..?

అధికారి: అవును, ఈసారి ప్రశ్నాపత్రాలపై సీరియల్ నంబర్లు కూడా వస్తున్నాయి, క్యూఆర్ కోడ్ కూడా వస్తుందని తెలిసింది. ఎక్కడ కూడా ప్రశ్నాపత్రాలు లీకేజ్ కాకుండా, అయితే ఎక్కడ అయినవో తెలవడానికి ఇంటర్ బోర్డు నూతన విధానాన్ని తీసుకువస్తుంది.

నవతెలంగాణ: పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి ఏర్పాట్లు చేశారు..?

అధికారి : ప్రతి పరీక్షా కేంద్రంలో మంచినీరు, గాలి రావడానికి ఫ్యాన్లు, విద్యుత్ దీపాలు, డ్యూయల్ డెస్కులు, ఒక ఏఎన్ఎంను నియమించి, కొన్ని రకాల మందులను కూడా అందుబాటులో ఉంచుతున్నాం.

నవతెలంగాణ: విద్యార్థులకు మీరిచ్చే సూచనలు, సలహాలు..?

అధికారి : పరీక్ష కేంద్రానికి విద్యార్థులు గడియారాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకరావద్దు. పరీక్షా సమయానికి గంట ముందే సెంటర్‌కు చేరుకోవాలి. పరీక్షకు ఒక రోజు ముందే తమ సెంటర్‌ను చూసుకోవడం మంచిది. పరీక్షల సమయంలో త్వరగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకోవడం మంచిది. వేసవికాలం కాబట్టి నీరుని ఎక్కువగా తాగండి. సరిపడే అంత నిద్ర పోవాలి. మానసికంగా ఆందోళనకు గురి అవుతే టెలి మానస్ టోల్ ఫ్రీ నెంబర్ 14416కి ఫోన్ చేస్తే మనసు ప్రశాంతంగా ఉండడానికి సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతుంది. పరీక్షల సమయానికి ఆర్టీసీ వారు బస్సులు నడిపే విధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడం జరిగింది, విద్యార్థులు ఆర్టీసీ బస్సులను ఉపయోగించుకోవాలి. ఆందోళన చెందకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి. ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలలో మీకు వచ్చిన సమాధానాలను ముందు రాయండి. **అందరికీ ఆల్ ది బెస్ట్.**

సైన్స్ ఎగ్జిబిషన్‌తో ఆచరణాత్మక జ్ఞానం

- సెయింట్ జోసెఫ్ పాఠశాలలో ఘనంగా సైన్స్ ఫెయిర్



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

సైన్స్ ఎగ్జిబిషన్ విద్యార్థులు నేర్చుకోవడానికి ఆచరణాత్మక జ్ఞానాన్ని అందిస్తుందని హుస్నాబాద్ ఎంఈఓ మనీలా అన్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో సైన్స్ ఫెయిర్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి మనీలా, సింగిల్ విండో చైర్మెన్ బొల్లిశెట్టి శివయ్య హాజరై సైన్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. దాదాపు 400 వివిధ అంశాలపై వినుతన ఆలోచనలతో ప్రయోగాల నమునాలు విద్యార్థులు ప్రదర్శించారు. విద్యార్థులు వివిధ సైన్స్ ప్రదర్శనలు వివరించారు. హుస్నాబాద్ నుంచి అనేక పాఠశాలల పిల్లలు, కరీంనగర్ నుంచి సొసైటీ పాఠశాలల పిల్లలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ ఆవిష్కరణల పట్ల ఆసక్తిని సృష్టించిందన్నారు. విద్యార్థులు నేర్చుకోవడానికి ఇటువంటి వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించినందుకు పాఠశాల యాజమాన్యాన్ని ప్రశంసిం చారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఫాదర్ ఇ. విజయ్ కుమార్ రెడ్డి తదితర్లులు పాల్గొన్నారు.

గజ్వేల్‌ను ఏడారిగా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ తలాపునా మల్లన్న సాగర్, కొండపోచమ్మ జలాశయాలు ఉన్నప్పటికీ గజ్వేల్ నియోజకవర్గంలోని సాగు భూములను ఏడారిగా కాంగ్రెస్ ప్రభుత్వం మారుస్తుందని ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని సాగర్ కాల్వలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలువల్లో సాగునీరు లేకపోవడం వల్ల దాని కింద ఉన్న 400 ఎకరాల సాగుచేసిన వరికి నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గం ఏడారిగా మార్చేందుకు కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. రైతులకు ఓపక్క కరెంటు కష్టాలు మరోపక్క సాగునీటి కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తుందన్నారు. గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి గ్రామం నుంచి వెళ్లిన కొండపోచమ్మ కాలువ పూర్తిగా ఎండిపోయి కాల్వ కింద సాగు చేస్తున్న పంటలు ఎండిపోతున్నాయని ఇక్కడ 300 ఎకరాల వరకు సాగునీరు అందుతే బాగుంటుంది అన్నారు. వెంటనే సాగునీరు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు చెరుకు చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు: టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి



నవతెలంగాణ-సంగునూరు

అర్హులందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి స్పష్టం చేశారు. సోమవారం పైలట్ గ్రామం నాగరాజు పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా యాదగిరి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామంలో డబుల్ ఇండ్లు లేని వారికి వంద శాతం ఇండ్లు మంజూరు చేసి పెదోడి సొంతింటి కళ నిజం చేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇవ్వడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి వారికి ఇండ్లు నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని పేర్కొన్నారు. అర్హులై ఉండి ఇండ్లు రాకుంటే ఇందిరమ్మ కమిటీకీ, ఎంపీడీఓ, లేదా కాంగ్రెస్ పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లి ఇండ్లు పొందాలని దానికి వారు మీకు పూర్తిగా సహకరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాగుల కృష్ణ, ముక్కెర లింగం, మాజీ సర్పంచ్ చేర్యాల బాలయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటేశం, మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల్లో కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు

- 100 శాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు పట్టు



నవతెలంగాణ-గజ్వేల్

పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో స్పెషల్ క్లాసులు కొనసాగుతున్నాయి. 100శాతం విద్యార్థులను ఉత్తీర్ణత చేసేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రయత్నాలు చేస్తున్నారు. విద్యార్థులను చురుకుగా తీర్చిదిద్దుతున్నారు.గజ్వేల్ మండలంలో ఉదయం 8.15 నుంచి 9.15, సాయంత్రం 4.15 నుంచి 5.30 వరకు స్పెషల్ క్లాస్ నిర్వహిస్తున్నారు. గజ్వేల్ మండలంలో జనవరి 18 నుంచి మార్చి 19 వరకు ఈ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారు. మండలంలో 12 జిల్లా పరిషత్ పాఠశాల ప్రభుత్వ పాఠశాలలో ఒకటి, కేజీబీవీపీ ఒకటి, మోడల్ స్కూల్ ఒకటి ఉన్నాయి. ప్రత్యేక తరగతులకు హాజరు అవుతున్న విద్యార్థులకు న్యూట్రిన్స్, శనిగలు, మిల్స్, తదితర వాటిని అందిస్తున్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ మార్చి 6 నుంచి 15 వరకు నిర్వహిస్తున్నారు. ఇందుకు సిద్ధం చేస్తున్నారు.

గాగిల్లాపూర్ శివాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-మద్దూరు

మండల కేంద్రంలోని గాగిల్లాపూర్, గ్రామంలోని శివాలయంలో ధ్వజస్తంభ, నాగ సుబ్రహ్మణ్య స్వామి, ప్రతిష్టాపన ఏడవ వార్షికోత్సవ సందర్భంగా ఆలయంలో జరిగిన హెూమం శివపార్వతుల కళ్యాణానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మేక మల్లేశం, మాజీ జెడ్పీటీసీ నాచగోని పద్మా వెంకట్ గౌడు, దూల్మిట్ట సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షురాలు చొప్పరి వరలక్ష్మి సాగర్, మాజీ సర్పంచ్ బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, పీఎస్‌సీఎస్ డైరెక్టర్ మేక మల్లేశం, మద్దూరు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దామెర మల్లేశం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలోనూ నిరంతర విద్యుత్ సరఫరా

- లో ఓల్టేజీ సమస్య తెలెత్తకుండా చర్యలు
- నోడల్ ఆఫీసర్ సాయిబాబా



నవతెలంగాణ-దుబ్బాక

రైతులకు, వినియోగదారులకు నిరంతరంగా నాణ్యమైన కరెంటును సరఫరా చేస్తామని, లో వోల్టేజ్, షార్టేజ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టామని సిద్దిపేట జిల్లా నోడల్ ఆఫీసర్, టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ కమర్షియల్ సాయిబాబా అన్నారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే విద్యుత్ అధికారుల దృష్టికి తేవాలని వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సోమవారం దుబ్బాక మండల పరిధిలోని అప్పనపల్లి సబ్ స్టేషన్‌ను జిల్లా ఎస్ఈ టీఆర్.చంద్రమోహన్‌తో కలిసి ఆయన సందర్శించారు. అక్కడి సిబ్బందికి సబ్ స్టేషన్ నిర్వహణ, నాణ్యమైన కరెంటు సరఫరా వంటి పలు సూచనలు చేశారు. వారి వెంట డివిజన్ ఇంజనీర్ టెక్నికల్ శ్రీనాథ్, డీఈ రామచంద్రయ్య, కన్స్ట్రక్షన్ ఏడీఈ కృష్ణమోహన్, దుబ్బాక సబ్ డివిజన్ ఏడీఈ సీహెచ్.గంగాధర్, దుబ్బాక రూరల్ ఏఈ జయకృష్ణ పలువురున్నారు.

చివరి మజిలీకి దారేది..!

- ఇండ్ల మధ్యనే అంత్యక్రియలు



నవతెలంగాణ-గజ్వేల్

స్మశానవాటికలు నిర్మించకపోవడంతో చనిపోయిన వ్యక్తులు చివరి మజిలీ నోచుకోవడం లేదు. ఇండ్ల మధ్యనే చివరి మజిలీ జరుగుతుంది. నిర్వాసిత గ్రామాల్లో వ్యక్తులు చనిపోతే అక్కడనే అంత్యక్రియలు జరపడంతో చుట్టుపక్కల ఉన్న ఇండ్లు దుమ్ము పొగా ఇళ్ళలోకి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. మల్లన్న సాగర్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని మూడేళ్లుగా జిల్లా, మండల, గ్రామ కార్యాలయ చుట్టూ నిర్వాసితులు తిరగని రోజు లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చి 15 నెలలు గడిచిన ఇప్పటివరకు తట్ట మట్టి పొయ్యలేదని విమర్శ నిర్వాసితుల నుంచి వస్తుంది.

ఇంకా అందని పరిహారం.

మల్లన్న సాగర్ పరిధిలోని చాలామంది నిర్వాసితులకు ఇంకా పరిహారం రాలేదని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికీ కొందరు తాత్కాలిక నివాసంలోనే కాలం గడుపుతున్నారు. ఒక వేముల గట్టు గ్రామంలో దాదాపు 800 ఇండ్లు స్థలాలకు 408 మాత్రమే ఇచ్చారని ఇంకా చాలా మందికి ఇవ్వవలసి ఉందని నిర్వాసితులు పేర్కొన్నారు. మూడు నెలల కిందటే వృద్ధులు కలెక్టరేట్‌కు వెళ్లి వినతి పత్రాలు అందించారు.

మృతదేహంతో ఆందోళన..

ఈ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల ఇటీవల ముస్లిం మైనార్టీ మహిళ చనిపోవడంతో కబ్రిస్తాన్ లేకపోవడం వల్ల నేరుగా గజ్వేల్ ఆర్డీవో కార్యాలయం వద్దకు మృతదేహంతో ముస్లిం మైనార్టీలు వచ్చి ఆందోళన నిర్వహించారు. అధికారులు మాత్రం ఉన్నంత అధికారుల దృష్టికి తీసుకు పోతామని చెప్పి ఇప్పటివరకు ఆ విషయంలో శ్రద్ధ వహించడం లేదని నిర్వాసితులు అంటున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మల్లన్న సాగర్, కొండపోచమ్మ నిర్వాసితుల సమస్యలపై చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేయగా విషయాలను కలెక్టర్ దృష్టికి నిర్వాసితులు తీసుకుపోయారు. కాలనీల సమస్యలను వినేందుకు అధికారులు కానీ అటువైపు రాలేదని నిర్వాసితులు అంటున్నారు.



పదో తరగతి ప్రీ ఫైనల్ పరీక్ష వేళల్లో మార్పులు సరికాదు

నవతెలంగాణ-సిద్దిపేట

రంజాన్ మాసం పేరు చెప్పి ఈ నెల 6 నుంచి జరిగే పదో తరగతి ప్రీ ఫైనల్ పరీక్షా వేళల్లో మార్పులు చేస్తూ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఒక సర్క్యులర్‌ను రిలీజ్ చేయడం సరికాదని ఏబీవీపీ నగర కార్యదర్శి పరశురాం అన్నారు. సోమవారం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు స్థానిక ముస్తాబాద్ చౌరస్తా వద్ద రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. మండుతున్న ఎండలను చూసి తల్లిదండ్రులు, వైద్య నిపుణులు ఒంటి పూట బడులు నడపాలని విజ్ఞప్తి చేస్తుంటే, రాష్ట్ర విద్యా శాఖ స్కూల్ విద్యార్థుల ప్రాణాలను ఫణంగా పెట్టి దిక్కుమాలిన నిర్ణయాలను తీసుకుంటున్నదన్నారు. రంజాన్ మాసంకు విద్యార్థుల పరీక్షలకు సంబంధం ఏంటో విద్యా శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. మిట్ట మధ్యాహ్నం మండుటెండలో పరీక్షలు నిర్వహించమని ఏ విద్యావేత్తలు, వైద్య నిపుణులు సలహా ఇచ్చారో తెలపాలన్నారు. వెంటనే ఉదయం వేళల్లో పరీక్షలు నిర్వహించేలా పరీక్షా సమయాల్లో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పసి పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే తరువాత జరుగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షుడు భాను, జోనల్ ఇంచార్జ్ సాయిశంకర్, కార్తీక్, విష్ణు, విద్యార్థులు పాల్గొన్నారు.



బీడీ కార్మికులకు చేతినిండా పని కల్పించాలి

-బీడి అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.గోపాలస్వామి



నవతెలంగాణ-సిద్ధిపేట

పట్టణంలోని ఎం/ఎస్ లంగర్ బీడీ కార్మికులకు చేతి నిండా పని కల్గించి, 26 రోజుల పని కల్పించాలని, మూసివేసిన బ్రాంచీలను వెంటనే ప్రారంభించాలని బీడి అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.గోపాలస్వామి సంస్థను డిమాండ్ చేశారు. సోమవారం పట్టణ కేంద్రంలో బీడీ కార్మికులతో సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, లంగర్ బీడీ సెంటర్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లంగర్ బీడీ యాజమాన్యం కార్మికులకు చేతినిండా పని కల్పించాలని, పని లేక కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదేవిధంగా మూసివేసిన బ్రాంచీలను ఓపెన్ చేసి యధావిధిగా కార్మికుల నుంచి బీడీలను తీసుకోవాలని డిమాండ్ చేశారు. లంగర్ బీడీ యాజమాన్యం వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేనియెడల పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీడి అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి.భాస్కర్, నాయకులు కనుకయ్య, సాజిద్ టేకేదారులు, బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కాలువల నిర్మాణం పూర్తి చేసి సాగునీరు అందించాలి

నవతెలంగాణ-కొండపాక



మల్లన్న సాగర్ నుంచి కొండపాక మండలం రాంపల్లి, బందారం, అంకిరెడ్డిపల్లి, దర్గా గ్రామాలకు కాలువలను నిర్మించి సాగు నీరు ఇవ్వాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి అధికారులను కోరారు. సోమవారం సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్‌కు వినతి పత్రం అందజేశారు. మల్లన్న సాగర్ నుంచి తపాస్‌పల్లి రిజర్వాయర్‌కు అండర్ గ్రౌండ్ కాలువను త్వరలో త్వరగా పూర్తిచేసి భూములు కోల్పోయిన వారికి పరిహారం ఇప్పించాలన్నారు. ఆయన వెంట డీసీసీబీ ఉమ్మడి మెదక్ జిల్లా చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి, హౌసింగ్ చైర్మెన్ మాజీ భూమిరెడ్డి, కొండపాక మండల పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ వాసర లింగారావు, కాంగ్రెస్ నాయకులు బందారం పరుశరాములు, గంగాధర్, కోపరేట్ డైరెక్టర్ బూర్గుల సురేందర్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

పంటలు ఎండిపోతున్నాయి.. నీళ్లు వదలండి

-రోడ్డుపై ధర్నా చేసిన రైతులు



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

పంటలు ఎండిపోతున్నాయని నీళ్ల వదలండి అంటూ రైతులు రోడ్డు మీద ధర్నా చేసి నిరసన తెలిపారు. సోమవారం సిద్ధిపేట రూరల్ మండల పరిధిలోని అంకంపేట చెరువుకు నీళ్ల వదలాలని లక్ష్మీదేవి పల్లి స్టేజి వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. కాలేశ్వరం నీటిని విడుదల చేసి నెల రోజులకు పైగా గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు అంకంపేట చెరువుకు చుక్క నీళ్లను కూడా వదలలేదు. గతంలో పలుమార్లు ఇరిగేషన్ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. అంకంపేట చెరువు కింద 350 ఎకరాల ఆయకట్టు ఉంటుంది. ఈ చెరువులో నీళ్ల లేకపోవడం ద్వారా భూగర్భ జలాలు తగ్గిపోయాయి. దీని ద్వారా బోరు బాగున్నారు మేక పొలాలు ఎండిపోతున్నాయి ప్రభుత్వ అధికారులు స్పందించి చెరువులోకి నీళ్ల వదిలి పంట పొలాలను కాపాడాలని రైతులు కోరారు.

సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-సిద్ధిపేట



సిద్ధిపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో సన్‌ఫ్లవర్ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అబ్దుల్ హమీద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. యాసంగి 2024-25 సీజన్‌లో సిద్ధిపేట జిల్లాలో 11,193 ఎకరాల్లో సన్‌ఫ్లవర్ సాగు జరిగిందని, అంచనా ఉత్పత్తి 7,436.32 మెట్రిక్ టన్నులు కాగా, సగటు దిగుబడి 6.64 క్వింటాళ్ల ఎకరానికి నమోదైందని తెలిపారు. ప్రస్తుత సీజన్ అంచనా ఉత్పత్తిని పరిగణనలోకి తీసుకుని సిద్ధిపేట, హుస్నాబాద్, బేజ్జంకి, గజ్వేల్, తొగుట, చిన్నకోడూరు, అక్కన్నపేట మండలాల్లో సన్‌ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నా మని, ఈ కేంద్రాలను స్థానిక సహకార సంఘాలు నిర్వహించనున్నారని తెలిపా రు. ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా నేటి నుంచి కార్యకలాపాలు ప్రారంబి . స్తున్నామని తెలిపారు. రైతులు తమ సన్‌ఫ్లవర్ పంటను కనీస మద్దతు ధర రూ.7,280లకు మాత్రమే విక్రయించాలని, ప్రామాణిక నాణ్యత ప్రమాణాలు పాటి స్తూ, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియో గించుకోవాలన్నారు. వ్యాపా రుల కు తక్కువ ధరకు విక్రయించకుండా, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిఎం మార్కెడ్ క్రాంతి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, జిల్లా సహకార అధికారి నాగమణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందించాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-రాయపోల్



ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించాలని సిద్ధపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ మండలం ఆరేపల్లి ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూరగాయలు వంట పాత్రలు ఎప్పటికప్పుడు పరిశీలించి పిల్లలకు మంచి భోజనం అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు సూచించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి, అభినందిస్తూ వెనుకబడిన పిల్లల్ని చదవడం, రాయడం వచ్చే విధంగా తగిన సమయం కేటాయించాలని సూచించారు. పాఠశాలలో ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నారు అని డీఈవో శ్రీనివాస్ రెడ్డి అడగగా? పాఠశాలలో ముగ్గరు ఉన్నారన్నారు. ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా విద్యను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఏస్ రుసుంపై 25 శాతం తగ్గింపు

-ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
-మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్

నవతెలంగాణ-సిద్దిపేట



రాష్ట్ర ప్రభుతము ఎల్ఆర్ఎస్ రుసుముపై 25 శాతం తగ్గింపు రాయితీ ప్రకటించిందని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తగ్గింపు రాయితీ 31 మార్చి వరకు ఉంటుందని, 2020లో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్లాటు యజమానులు రాయితీ సద్వినియోగం చేసుకొని, పూర్తి ఫీజు చెల్లించాలని సూచించారు. అనధికార లే ఔట్ ట్లు, ప్లాట్ల క్రమబద్దీకరణ కొరకు దరఖాస్తుదారుల కోసం పురపాలక సంఘ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏదైనా సందేహాలు ఉన్నట్లయితే హెల్ప్ లైన్ నంబర్ 9505507248ని సంప్రదించాలని సూచించారు.

31 వరకు ఎల్ఆర్ఎస్‌కు అవకాశం

-కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక : అనుమతి లేని అనధికార లే ఔట్లలో ప్లాట్లు కొన్న యజమానులు వాటిని రెగ్యులరైజేషన్ చేసుకోవడానికి ప్రభుత్వం 25 శాతం రాయితీతో ఈ నెల 31 వరకు చివరి అవకాశం కల్పించిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక మున్సిపల్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి సోమారం ఒక ప్రకటనలో కోరారు.

తపాస్ పల్లి రిజర్వాయర్ ద్వారా పంట పొలాలకు నిరందించాలి

- ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి
- రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం
- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



నవతెలంగాణ-కొమురవెల్లి

తపాస్ పల్లి రిజర్వాయర్ నింపి కాలువల ద్వారా ఎండిపోతున్న వరి పంట పొలాలకు సాగునీరు అందించాలని సీపీఐ(ఎం) పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం లెనిన్ నగర్ గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలోఎండిపోయిన వరి పంటలను పరిశీలించారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడు తూ.. కొమురవెల్లి మండలం సముద్ర మట్టానికి 550 మీటర్ల ఎత్తైన ప్రదేశమని మండలం ఎప్పటికీ కరువు కాటకాలలో ఉండడం వల్ల దూర దృష్టితోనే తపస్ పల్లి రిజర్వాయర్ నిర్మించారని, తలాపున రిజర్వాయర్ ఉన్న నీళ్ల లేక వరి పంటలు ఎండిపోవడంతో రైతులు ఆవేదనకు గురవుతున్నారని తెలిపారు. భూగర్భ జలాలు అడుగంటి బోర్లలో నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బోర్లు నీళ్ల పోయడం లేదని తెలిపారు. ముందస్తుగానే సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో డ్యామును నింపి కాలువల ద్వారా చెరువులు కుంటలు నింపాలని మండల తహసిల్దార్‌కు వినతి పత్రాల ద్వారా తెలియజేసిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడం వల్లనే రైతులు వేసిన వరి పంటలు మొత్తం ఎండిపోయి తీవ్రంగా నష్ట పోతున్నారని , ప్రభుత్వం వెంటనే ఎండిపోయిన పంటలను పరిశీలించి ఎకరానికి రూ.50 వేలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో రైతాంగాన్ని కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి,మండల కార్యదర్శి తడూరి రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్, నాయకులు దాసరి చక్రపాణి, దాసరి బాలస్వామి, దాసరి పర్శరాములు, దాసరి మహేష్, దాసరి ముత్తయ్య, దాసరి రాములు, దాసరి శ్యామ్, రైతులు పాల్గొన్నారు.

ప్రవీణ్ బార్ అండ్ రెస్టారెంట్‌లో చెలరేగిన మంటలు

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల పట్టణ కేంద్రంలోని వీరభద్ర థియేటర్ పక్కన ఉన్న ప్రవీణ్ బార్ అండ్ రెస్టారెంట్‌లో సోమవారం సాయంత్రం అగ్నిప్రమాదం జరిగింది. బార్లో గల వంటగదిలో నుంచి పొగ వెళ్లే చిమ్ని దగ్గర మంటలు చెలరేగడంతో పక్కనున్న వైర్లు అంటుకొని షార్ట్ సర్క్యూట్‌తో పెద్దగా మంటలు చెలరేగాయి. బార్ అండ్ రెస్టారెంట్‌లో మద్యం సేవించడానికి వచ్చిన వ్యక్తులు మంటలు చూసి భయంతో బయటకు పరుగులు తీశారు. మంటలు ఒక్కసారిగా చెలరేగడంతో లోపల ఏమవుతుందో అని ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఇది గమనించిన స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. బార్ అండ్ రెస్టారెంట్లో ఫైర్ సేఫ్టీ పరికరాలు లేకపోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రెస్టారెంట్‌లో ఫైర్ సేఫ్టీ పరికరాలు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఖమ్మంపల్లి శివారులో అంటుకున్న అడవి

-రెవెన్యూ, అటవీ భూముల్లో లేచిన మంటలు
-ట్రాక్టర్ దగ్ధం,మామిడి తోటలకు నష్టం

నవతెలంగాణ-కొండపాక



కొండపాక మండలం ఖమ్మం పల్లి అడవి ప్రాంతంలో సోమవారం మంటలు లేచాయి. మంటలు విపరీతంగా రావడంతో వందలాది ఎకరాలకు మంటలు వ్యాపించి అంటుకున్నాయి. మంటల్లో ప్రయివేటు వ్యక్తుల చెందిన భూముల్లో పంటలు దగ్ధమయ్యాయి. మామిడి తోటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వల్లంగల్ల రాములు అనే రైతు ట్రాక్టర్ కాలిపోయింది. మంటలు గ్రామం దిక్కున చెలరేగడంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళన గురయ్యారు. వెంటనే ఫారెస్ట్ అధికారులకు, పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఫైర్ ఇంజన్ చేరుకొని సిబ్బంది మంటలను ఆర్పారు.

రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి స్వాతి రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట



కక్షిదారులు లోక్ అదాలత్ ద్వారా రాజీమార్గంలో ఉచితంగా కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎస్.స్వాతి రెడ్డి పిలుపుని చ్చారు. సోమవారం కోర్టు కార్యాలయంలో విలేకరులతో ఆమె మాట్లాడుతూ.. ఈనెల 8న జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ ద్వారా అవసరమైన వారికి ఉచిత న్యాయ సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ సివిల్, క్రిమినల్ కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ చక్కని మార్గం చూపిస్తుందని అన్నారు. ఈ లోక్ అదాలత్ ద్వారా భార్యాభర్తల విడాకుల కేసును మినహాయించి మిగతా ప్రతి ఒక్క సివిల్ కేసును రాజీ చేసుకోవడానికి వీలుంటుందనీ, అలాగే నిర్దేశించిన కొన్ని క్రిమినల్ కేసులను కూడా రాజీ ద్వారా పరిష్కరించుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో గత సంవత్సరం నిర్వహించిన లోక్ అదాలత్ లో 5505 కేసులను మొత్తం 25 వేల కేసులను పరిష్కరించడం జరిగిందనీ, లోక్ అదాలత్ లో పరిష్కారమైన కేసులకు పూర్తి చట్టబద్ధత ఉంటుం దన్నారు. ఈనెల 8న నిర్వహించనున్న లోక్ అదాలత్‌లో కక్షిదారులు అధికంగా పాల్గొని రాజీ మార్గం ద్వారా తమ కేసులను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.

ఆలయంలో షాడో చైర్మెన్‌గా మహాదేవుని శ్రీనివాస్

- ఆలయంలో నిర్మాణ పనుల నుండి కమిషన్లు
- ఆలయ భూములు కాజేయడానికి తీవ్ర ప్రయత్నం
- ఆలయంలో కాంగ్రెస్ కార్యకర్తలకు వాకీ టాకీలు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సత్తిరెడ్డి

నవతెలంగాణ - కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్న ఆలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ షాడో చైర్మెన్‌గా వ్యవహరిస్తూ ఆలయ నిర్మాణ పనుల కాంట్రాక్టర్ల నుంచి, వాలంటీర్లకు ఇచ్చే జీతాల్లో కమిషన్లు వసూలు చేస్తున్నాడని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి సత్తిరెడ్డి మాట్లాడుతూ.. కొమురవెల్లి మల్లన్న ఆలయంలో 8 మంది పాలకమండలి సభ్యులను దేవాదాయ శాఖ నియమించినా స్థానికుడనంటూ షాడో చైర్మెన్‌గా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ వ్యవహరిస్తు పాలక మండలి సభ్యుల పాత్రను శూన్యం చేశాడని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునికి ఆలయంలో ఏమి పని ఉంటుందని ప్రశ్నించారు. కొమ్మూరిని తప్పుదోవ పట్టిస్తూ ఆలయంలో జరుగుతున్న నిర్మాణ పనులకు ఆలయ నిధులను కేటాయింపు చేస్తూ కమిషన్లు దండుకుంటున్నాడని ఆరోపించారు. ఇటీవల భూ దందాలు సెటిల్మెంట్లు చేస్తూ లక్షల రూపాయలు వసూలు చేశాడని ఆరోపించారు. ఆలయ ఉద్యోగులను బెదిరిస్తూ తను చెప్పినట్టే నడుచుకోవాలని హుకుం జారీ చేస్తు అతనే వివిఐపి పాసులు జారీ చేస్తున్నాడన్నారు. ఆలయ భూములు కాజేయడానికి మహాదేవుని శ్రీనివాస్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాడని తెలిపారు. భక్తులకు సేవలు అందించడం కోసం అధికారుల వద్ద ఉండాల్సిన వాకి టాకీలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ఇవ్వడమే ఆయన దౌర్జన్యానికి నిదర్శనం అన్నారు. ఆలయ అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒక్క రూపాయి కేటాయిం చలేదన్నారు. ఇంత జరుగుతున్న ఆలయ ఈవో అంటీ ముట్టనట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావి స్తుందన్నారు. వెంటనే ఆలయానికి సంబంధం లేని వ్యక్తుల ను తొలగించకపోతే సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక మంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీం దర్, జిల్లా కమిటీ సభ్యురాలు అత్తిని శారద, మండల నాయ కులు తాడూరి మల్లేశం, కానుగుల రాజు, కర్రోళ్ల ఎల్లయ్య, సార్ల యాదయ్య దాసరి మహేష్ తదితరులు పాల్గొన్నారు



సిద్దిపేట ఆసుపత్రిలో నేషనల్ హియరింగ్ అవర్నెస్



నవతెలంగాణ-సిద్ధిపేట

జాతీయ వినికిడి వారోత్స వాలను పురస్కరిం చుకొని సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఈఎన్ టీ విభాగం ఆధ్వర్యంలో నేషనల్ హియరింగ్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు ఈఎన్‌టీ అవయవాలపై జాగ్రత్తలను ప్రజలకు సూచించారు. వినికిడి సమస్యలపై విద్యార్థులు, రోగులకు అవగాహన కల్పించారు. కోహెడ నుంచి వచ్చిన కేజీవీబీ విద్యార్థులు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పాల్గొన్నారు.

మల్లన్న ఆలయ కోనేరులోని మురుగు నీటిలో పుణ్య స్నానాలు


- పరిసరాలు అపరిశుభ్రమైన పట్టించుకోని ఆలయ ఈవో
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏర్పుల మహేష్, ధర్మకర్త నర్సింహులు

నవతెలంగాణ-కొమురవెల్లి



ప్రముఖ పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ కోనేరులో భక్తులు శుద్ధిలేని మురుగు నీరులో పుణ్య స్నానాలు చేస్తున్న ఆలయ అధికారులు పట్టించుకోవడం లేదని, మాజీ ధర్మకర్త ముత్యం నర్సింహులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏర్పుల మహేష్ ఆరోపించారు. సోమవారం పార్టీ నాయకులతో కలిసి కోనేరు ప్రాంగణం సందర్శించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో కోనేరు నీటి శుద్ధి కొరకు రూ. 9లక్షలతో నీటిని నిరంతరం శుద్ధి చేసే యంత్రాన్ని కోనుగోలు చేశారని తెలిపారు. ఆలయ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం నీటి శుద్ధియంత్రం పని చేయకపోవడంతో మురుగు నీటిలోనే పుణ్య స్నానాలు చేసి మల్లన్న భక్తులు దర్శనానికి వెళ్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిసరాల్లో ప్రాంతాల్లో అపరిశుభ్రంగా దుస్తులు, ప్లాస్టిక్ వంటి వ్యర్థ పదార్థాలు పేరుకు పోయాయన్నారు. భక్తులు స్నానం అనంతరం దుస్తులు మార్చుకునేందుకు ఏర్పాటు చేసిన తడకల గదులు కూడా తీవ్ర దుర్వాసన వస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, భక్తులకు తాగునీటి సౌకర్యంతో పాటు పరిసరా లను శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన లు నిర్వ హిస్తామని ఆలయ ఈవోను హెచ్చరించారు. ఈ కార్యక మంలో మండల బిఆర్ఎస్ నాయకులు కొండ శ్రీధర్, గొల్లపల్లి ఆంజనేయులు, చల్లా బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నవతెలంగాణ-కొండపాక : మండలం తిమ్మారెడ్డిపల్లి శివారులో నడుచుకుంట వెళ్తున్న వ్యక్తిని మోటార్ సైకిల్ ఢీకొట్టడంతో తీవ్రగాయలకు గురైన వ్యక్తి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. కుకునూర్ పల్లి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం మండలం మంగోల్ గ్రామానికి చెందిన తోడేటి పెంటయ్య (60) అనే వ్యక్తి మెదినీపూర్‌లో బంధువుల వివాహం ఉంటే వెళ్లి అక్కడ నుంచి ఆదివారం రాత్రి నడుచుకుంటూ కొండపాకలోని బంధువుల ఇంటికి వెళ్తున్న క్రమంలో హైదరాబాద్ నుంచి కరీంనగర్ వైపు వెళుతున్న మోటార్ సైకిల్ ఢీ కొట్టింది. దాంతో ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం తెలుసుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. మెరుగైన చికిత్స కోసం ఆర్‌వీఎం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

ముందస్తు అడ్మిషన్ చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బత్తుల అభిషేక్ భాను, ఆముదాల రంజిత్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్



జిల్లా వ్యాప్తంగా ముందస్తు అడ్మిషన్ లు చేస్తూ విచ్చలవిడిగా విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బత్తుల అభిషేక్ భాను ఆముదాల రంజిత్ రెడ్డి అన్నారు.జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం విద్యాశాఖ ఆఫీస్ కార్యాలయంలో డీఈఓ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డికి కలసి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అనేక ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నారని తెలిపారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు బహిరంగంగా ముందస్తు అడ్మిషన్లు బోర్డులు వేసిన స్థానిక ఎంఈఓలు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని డిమాండ్ చేశారు. ఇప్పటికే అకాడమీ ఇయర్ ముగియకముందే ముందస్తు అడ్మిషన్లు చేయడం ద్వారా విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు, డీఈఓ ముందస్తు అడ్మిషన్లపైన చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షాన ఎస్ఎఫ్ఐగా జిల్లా వ్యాప్తంగా ముందస్తు అడ్మిషన్లపై ధర్నాలు ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తాడూరి భరత్ కుమార్ కోనేరు ప్రవీణులు పాల్గొన్నారు

సకాలంలో పన్నులు చెల్లిద్దాం.. పట్టణాభ్యృద్ధికి తోడ్పడదాం

నవతెలంగాణ-సిద్ధిపేట

పట్టణ ప్రజలంతా పన్నులు సకాలంలో చెల్లించాలని, పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ కోరారు. సోమవారం పట్టణం లోని పలు భవనాలు, కమర్షియ ల్ భవనాలు పన్ను చెల్లించాలని నేరుగా కమిషనర్, ఆర్వో శ్రీకాంత్, సిబ్బంది బాలకృష్ణలతో పన్నులు వసూలు చేశారు. ఇంటి, నీటి పన్ను కలెక్షన్ తప్పనిసరిగా మార్చి 31 వరకు 100 శాతం పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. సిద్దిపేట పట్టణంలో వ్యాపారాలు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.



అక్రమంగా ఇసుక తరలిస్తున్న యజమానికి జరిమానా

నవతెలంగాణ-మద్దూరు : మండలంలోని జాలపల్లి, గ్రామం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఖాతా గ్రామానికి చెందిన టీఎస్ 36 జె 6703 ట్రాక్టర్‌ను పట్టుకొని అక్రమంగా ఇసుక తరలిస్తున్న యజమానికి రూ.15 వేల జరిమానా విధించినట్లు తహసీల్దార్ మధుసూదన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-పాపన్నపేట



ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని మల్లంపేట గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం మల్లంపేట గ్రామానికి చెందిన గంగన్నోల్ల రత్నయ్య (55) కూలీ పనులు చేసుకుంటున్నాడు. ఆదివారం రాత్రి ఇంట్లో భోజనం చేసి అదే గ్రామంలో తన కూతురి ఇంటి వద్ద ఎవరు లేకపోవడంతో కూతు రు ఇంట్లో నిద్రించేందుకు వెళ్లాడు. సోమవారం ఉదయం ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో స్థాని కులు చూడగా రత్నయ్య ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబీకులకు సమాచారం అందించారు. పోలీసులు ఘట నా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. తన తండ్రి మృతిపై అనుమానం ఉందని కూతురు ఉషాల చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

-తొగుట ఎస్ఐ రవికాంత్ రావు.

నవతెలంగాణ-తొగుట



సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రవికాంత్ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. లాటరీ లో మీకు డబ్బులు వచ్చాయని సైబర్ నేరాలకు పాల్పడేవారిని నమ్మవద్దన్నారు. వారిని నమ్మితే ఓటిపి వచ్చింది చెప్పమని, ఆధార్ నెంబర్ చెప్ప మని ఇలా మోసాలు చేసే అవకాశం ఉందన్నారు. వారు చెప్పిన విధంగా మీ ఫోన్ ఒకసారి, రెండు సార్లు మీరు నెంబరును డయల్ చేస్తే మీ అకౌంట్ లో ఉన్న డబ్బులు పోతాయని వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్ని కలు వస్తుంటాయి పోతుంటాయి తెలిపారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని అన్నా రు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించిన, ఎవ రన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కళాకారులు కృషి చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రజా సమస్యల పరిష్కారానికి కళాకారులు కృషి చేయాలని ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ పిలుపునిచ్చారు. సంగారెడ్డిలోని ప్రజా సంఘాల కార్యాల యంలో సుందరయ్య భవన్ లో పీఎన్ఎం జిల్లా కమిటీ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ.. నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని పాటల రూపంలో రచించి సమస్యలను పరిష్కరించేలా కళాకారులు తమ కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రస్తుతం కళలు అంతరించి పోతున్నాయని వాటిని బతికించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కళాకాం ులు పాడే పాటల ద్వారా ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చెప్పే అవకాశం ఉంటుందన్నారు. ప్రజానాట్య మండలి జిల్లా మహాసభ మే నెలలో నిర్వహించడం జరుగుతందని, మండల కమిటీలు ఏర్పాటు చేసి సభ్యత్వం చేయాలని సూచి ంచారు. అన్ని రంగాల్లో కళాకారులు ఉంటారని వారిని గుర్తించి వారందరిని సభ్య లుగా చేయాలన్నారు. జిల్లా మహాసభల విజయవంతానికి అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదం ్శులు పి.ఆంజనేయులు, ఏ.నాగభూషణం, జిల్లా కమిటీ సభ్ యులు ఎం.అంజయ్య, దౌలప్ప, యేసు,రాజు, వై.రాజు, బి.శ్రీనివాస్, డి.ప్రభు, దుర్గన్న తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఆత్మ హత్య

నవతెలంగాణ-మనోహరాబాద్

కొద్ది రోజుల క్రితతం ఇల్లు నిర్మించుకున్నాడు అంతలోనే పెద్ద కూతురి వివాహం కుదిరింది దానికి తోడు ఆర్థిక ఇబ్బందులు దాంతో ఆర్థిక ఇబ్బందులు తాళలేక జీవితంపై విరక్తి చెంది చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలో జరిగింది. పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట గ్రామానికి చెందిన పిట్ల రాజు (44)కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. పిట్ల రాజు సోమవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో బయటకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లారు. తరువాత ఎంతకు తిరిగి రాకపోవడంతో చుట్టు పక్కల అంతా వెదుకుతుండగా తమ గ్రామానికి చెందిన మరో రైతు పొలం వద్ద ఉన్న చెట్టుకు పిట్ల రాజు అక్కడే ఉన్న డ్రిప్ పైపులతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలిపారు. కాగా పిట్ల రాజు కొద్ది రోజుల క్రితం ఇంటిని నిర్మించుకున్నాడని అంతలోనే పెద్ద కూతురు వివాహం కుదిరినట్టు పోలీసులు తెలిపారు. దాంతో ఆర్థికంగా ఉన్న ఇబ్బందులను తాళలేక జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాజు కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపారు.

మౌలిక వసతుల కల్పించేందుకు ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-కొండపాక

గ్రామాల్లోని మౌలిక వసతులు కల్పించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి అన్నారు. మండల పరిధిలోని లకుడారం, మాతపల్లి, మెదినిపూర్ మర్పడగలో పలు వీధుల్లో సీసీ రోడ్డు పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసి అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో భూమ్ రెడ్డి, విరుపాక శ్రీనివాసరెడ్డి , కందూరి ఐలయ్య, మిట్టపల్లి ఋషి, ఉండాలమ్మ, మురళి, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ సందర్భంగా వాకతాన్



నవతెలంగాణ-సిద్ధిపేట

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ ఆఫీస్ ఆధ్వర్యంలో ఎంపవర్ హర్ కార్యక్రమంలో భాగంగా సోమవారం సిద్దిపేటలో వాకథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌హెచ్‌ఈ వికాస్, ఎల్‌డీఎం బి.హరిబాబు, డివైఆర్‌హెచ్ వీరరాఘువ, డివైఆర్‌హెచ్ సంజయ్ చౌదరి, సహ సీనియర్ అధికారులు, బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

ప్రతి ఇంటి నుంచి భద్రాచల రామయ్యకు గోటి తలంబ్రాలు



నవతెలంగాణ-గజ్వేల్

కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొని భద్రాచల రామయ్య కళ్యాణానికి మేము సిద్ధం అంటూ రామనామ స్మరణ గంటపాటు చేస్తూ గోటితో వడ్లను ఓలిచి రామభక్తిని చాటుకున్నారు. సోమవారం ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు దంపతులు వడ్లను ఓలిచి తలంబ్రాలుగా రామరాజు కు అందించారు. ప్రతి ఒక్కరూ కూడా ఈ గోటి తలంబ్రాలలో పాల్గొనాలన్నారు. గ్రామ, గ్రామాన పంపిణికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తానని చెప్పడం సంతోషం

నవతెలంగాణ-సిద్ధిపేట



పీసీసీ కార్యవర్గ సమావేశం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పదో తేదీ లోపు అన్ని జిల్లా స్థాయిలో నామినేట్ పదవులు భర్తీ చేస్తానని చెప్పడం చాలా సంతోషకరమని కాంగ్రెస్ మైనార్టీ నాయకులు సికిందర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇస్తానని చెప్పడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్ననని తెలిపారు. కార్యకర్తలు లేకుంటే పార్టీ లేదని, కష్టపడిన కార్యకర్తలకు న్యాయం జరగాలని, పదవులు పొందిన వారు ప్రజల కోసం పని చేయాలన్నారు.

విద్యార్థులకు వైజ్ఞానిక పరిజ్ఞానం ఎంతో అవసరం

నవతెలంగాణ-రాయపోల్

విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచే వైజ్ఞానిక పరిజ్ఞానం ఎంతో అవసరమని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ స్వప్న, జేడీపీహెచ్ఎస్ రాయపోలు హెచ్ఎం ఎం. నాగరాజు అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండలం లింగరాజు పల్లి ఎంజేపీ గురుకుల పాఠశాలలో, రాయపోల్ జేడీపీహెచ్ఎస్ విద్యార్థులు లాబరేటరీ సందర్శన చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి శ్రీ ట్వినింగ్ ఆఫ్ స్కూల్స్ ప్రోగ్రాంలో భాగంగా సైన్స్ ఎక్స్పోజర్ విజిట్‌ను విద్యార్థులు సందర్శించడం జరిగిందన్నారు. విద్యార్థులు వివిధ రకాల వైజ్ఞానిక అంశాల పైన పరిజ్ఞానాన్ని సంపాదించుకున్నారు. అనంతరం రెండు పాఠశాలలు కలిసి నిర్వహించబడిన క్విజ్ కాంపిటీషన్ లో పాల్గొన్నారు. అలాగే కిచెన్ గార్డెన్ పరిశీలించి వివిధ రకాల మొక్కల జీవన విధానాలను వాటి ప్రాధాన్యతను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాల కుమారు, చంద్రకాంత్, రాజా, వెంకటలక్ష్మి, వెంకట్, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద ఆర్య వైశ్యుడికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-సిద్ధిపేట

జిల్లాలోని మిరుదొడ్డి మండల కేంద్రంకు చెందిన నిరుపేద ఆర్యవైశ్యులు గరిపల్లి మల్లికార్జున్‌కు రూ.72 వేలు ఆర్థిక సాయంను జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకుల సహకారంతో రాష్ట్ర, జిల్లా నాయకులు అందించినట్లు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి గంప శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మల్లికార్జున్‌కి పట్టణంలో ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్లికార్జున్ గత కొంతకాలంగా అనారోగ్యంతో భాదపడుతూ మందులకు, ట్రాన్స్ పోర్ట్ ఖర్చులకు సైతం డబ్బులు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసిందని అన్నారు. ఆర్యవైశ్యుల ఆర్థిక సహకారంతో సాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయిత రత్నకర్, జిల్లా వ్యవస్థాపక కన్వీనర్ మంచాల శ్రీనివాస్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి సముద్రాల హరినాథ్, జిల్లా కోశాధికారి మంకాల నవీన్ కుమార్, నాయకులు, పలువురు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి మంత్రి పొన్నం చేయూత

-మంత్రి చొరవతో రూ.50 వేలు అందజేత

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వెంకటరెడ్డి కుటుంబానికి గోపాలమిత్ర సంఘం అన్నివేళలా అండగా ఉంటుందని గోపాలమిత్ర సంఘం జిల్లా నాయకులు శివకుమార్ తెలిపారు. వెంకట్ రెడ్డి భార్య లక్ష్మీకి మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో గోపాలమిత్ర సంగం ద్వారా రూ.50 వేల తక్షణ సాయం అందించారు. ఈ మేరకు మందపల్లి గ్రామంలోని వెంకటరెడ్డి కుటుంబానికి సంఘం నాయకులు నగదు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెంకటరెడ్డి మరణ విషయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకు వెళ్ళగానే స్పందించి తక్షణ సాయం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, రవీందర్ రెడ్డి, కుమార్, హుశయ్య, ఫయాజ్, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు..



ఆలయ అభివృద్ధికి విరాళమందజేత

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని నూతన ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి లయన్స్ క్లబ్ సభ్యుడు స్వర్గం రాంప్రసాద్ సోమవారం రూ.2 వేలు విరాళమందజేశారు. మాజీ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎలుక రవీంద్ర ప్రసాద్, స్థానికులు హాజరయ్యారు.



విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని చేబర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాద్యాయులుగా వ్యవహరించారు. డిఈవోగా చరణ్, ఎంఈవోగా వివేక్, ప్రదానోపాద్యాయులుగా పూజ, ఉపాద్యాయులుగా రేణుక, అశ్మిత, అకాంక్ష ,దీక్షిత, అఖిల, గణేష్, చంద్రం, అర్చన, అక్షిత, జస్వంత్, సమీక్ష, కిరణ్, మహేందర్, వ్యవహరించిన విద్యార్థులు వారి అనుభవాలను తెలిపారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపా ద్యాయులు శంకర్ రెడ్డి, ఉపాద్యాయులు సిహెచ్. నర్సింగారావు, టి.రవీందర్ రావు, వెంకటయ్య రాజయ్య, కాంతరావు, డి.విశ్వేశ్వర్, గౌతమి, సుహాసి నీ, సీఆర్పీ అంజలి, విద్యార్థులు, తదితరులున్నారు.

నవతెలంగాణ-కొండపాక : కుకునూరు పల్లి మండలం తిప్పారం ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా మనీష్ పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్ బహదూర్ మాట్లాడుతూ.. నాయకత్వ విలువలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. స్వయం పరిపాలనతో బాధ్యతలు తెలుస్తాయన్నారు. మండల ఎంఈఓ బచ్చలి సత్త య్య సందర్శించి విద్యార్థులను అభినం దించారు. కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యా యులు శివకుమా ర్, ఆంజనేయులు, రవీందర్, అరుణ ,అనిల్ కుమార్, కనకయ్యలు పర్యవేక్షించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

నవతెలంగాణ-చేర్యాల : చేర్యాల మండలం పాత దొమ్మాట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదో తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ప్రధానోపాధ్యాయురాలిగా ఎల్.హారిక, తెలుగు, పీఈటీలుగా ఓ.వైష్ణవి, అనిల్ సాగర్, ప్రశాంత్ వ్యవహరించారు. అనంతరం బహుమతుల ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఎం.కుమార స్వామి, పీ. రవీందర్ రెడ్డి, ఎల్.స్వరూప,విద్యార్థులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-తొగుట : మండలం గణపురం ఉన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా పుల్లగుర్ల శీర్షిక, ఎంఈఓ గా బుచ్చగారి వంశీ, డిప్యూటీ డిఈఓగా గంగసాని జోష్న, డీఈవోగా శివంది లిహారిక, ఆర్జేడిగా గొట్టం ఇందు మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఇట్టి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన విద్యార్థుల బృందాన్ని ఉపాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కాముని అంజలి అభినందించారు.

